**అక్కడ సిమ్ కొంటే లీటర్ పెట్రోల్ ఫ్రీ..**

తెలుగు రాష్ట్రాల్లో నెలకొన్న పెట్రోల్ కొరతను ఓ టెలికాం సంస్థ వినూత్నంగా తమ వ్యాపారానికి అనుకూలంగా మార్చుకుంటోంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎయిర్‌టెల్ ప్రతినిధులు సరికొత్త ఆఫర్‌తో ముందుకొచ్చారు. తమ కంపెనీ సిమ్ తీసుకున్న వారికి లీటర్ పెట్రోల్‌ను ఉచితంగా ఇస్తామని ప్రకటించి అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు.


# నిజం చెప్తాం


Nijam Cheputham

తెలుగు దినపత్రిక






సూర్యాపేట | బుధవారం | 29-04-2026 | ఎడిటర్: కాముళ్ల కాంతయ్య | సంపుటి: 5 | సంచిక:183 | పేజీలు: 4 | వెల: రూ.1/-

శాంతినెలకొనేలా చేసేందుకు

## కృషి చేస్తాం

- ప్రజలకు ఉపయోగపడే ప్రతిదీ చేస్తామని అరాఘ్చీకి హామీ
- రష్యా అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపిన ఇరాన్ విదేశాంగ మంత్రి

**ఇంటర్నెట్ డెస్క్,ఏప్రిల్28**

ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధంపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ స్పందించారు. పశ్చిమాసియాలో తమకు సాధ్యమైనంత వరకు శాంతిపునరుద్ధరణ కోసం ప్రతిదీ చేస్తామని అన్నారు. సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీతో సమావేశమయ్యారు.





మైక్రోసాఫ్ట్ యూజర్లకు

## గుడ్ న్యూస్

- విండోస్ 11 ఏప్రిల్ అప్‌డేట్‌తో యూజర్లకు తీవ్ర ఇబ్బందులు
- కొన్ని సిస్టమ్స్‌లో బూట్ లూప్, బిట్‌లాకర్ రికవరీ సమస్యలు

**ఇంటర్నెట్ డెస్క్,ఏప్రిల్28**

విండోస్ 11 యూజర్లను చాలాకాలంగా వేధిస్తున్న అప్‌డేట్ సమస్యలకు పరిష్కారం చూపే దిశగా మైక్రోసాఫ్ట్ కీలక అడుగులు వేస్తోంది. బలవంతపు అప్‌డేట్లకు చెక్ పెడుతూ, యూజర్ల చేతికి పూర్తి నియంత్రణ ఇచ్చేలా కొత్త ఫీచర్లను పరీక్షిస్తోంది. అదే సమయంలో, ఏప్రిల్ నెలలో విడుదల చేసిన ఓ సెక్యూరిటీ అప్‌డేట్ వల్ల తలెత్తిన సమస్యలనూ పరిష్కరించే పనిలో పడింది.




నాసిక్ టీసీఎస్ కేసులో

## కొత్త మలుపు

- నాసిక్ టీసీఎస్ మత మార్పిడి ఆరోపణల కేసులో కొత్త మలుపు
- దర్యాప్తును మాలేగావ్, మలేషియా వరకు విస్తరించిన సిట్

**ఇంటర్నెట్ డెస్క్,ఏప్రిల్28**

నాసిక్‌లోని టీసీఎస్ కార్యాలయంలో మత మనోభావాలను దెబ్బతీశారని, బలవంతపు మత మార్పిడికి ప్రయత్నించారని నమోదైన కేసు సోమవారం కీలక మలుపు తిరిగింది. ఈ కేసు దర్యాప్తు నాసిక్ నగరాన్ని దాటి మాలేగావ్, మలేషియా వరకు విస్తరించిందని, ప్రధాన నిందితురాలు నిదా ఖాన్‌కు వ్యతిరేకంగా తమ వద్ద అదనపు ఆధారాలున్నాయని ప్రాసిక్యూషన్ నాసిక్ కోర్టుకు తెలియజేసింది.

తెలంగాణలో పెట్రోల్ కష్టాలు.. బంకుల వద్ద

# ‘నో స్టాక్’ బోర్డులు

**రాష్ట్రవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ కొరతతో వాహనదారుల ఇక్కట్లు**

- పలు బంకుల వద్ద ‘నో స్టాక్’ బోర్డులు, గంటల తరబడి క్యూలు
- ధరల పెంపు కోసమే కంపెనీలు కృత్రిమ కొరత అంటున్న డీలర్లు
- ఏపీ ప్రభావం, వదంతులే కారణమన్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- ఆదివారం రాత్రి నుంచి పలు పెట్రోల్ బంకుల వద్ద ‘నో స్టాక్’ బోర్డులు
- మరికొన్ని చోట్ల ద్విచక్ర వాహనాలకు రూ.500, కార్లకు రూ.2000 చొప్పున కోటా




**హైదరాబాద్,ఏప్రిల్28,(నిజం చెప్తుతాం)**

రాష్ట్రవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆదివారం రాత్రి నుంచి పలు పెట్రోల్ బంకుల వద్ద ‘నో స్టాక్’ బోర్డులు వెలిశాయి. దీంతో సోమవారం ఉదయం నుంచి వాహనదారులు ఇంధనం కోసం బంకుల చుట్టూ ప్రదక్షిణలు చేశారు. హైదరాబాద్ సహా హనుమకొండ, ఖమ్మం, కరీంనగర్ వంటి అనేక జిల్లాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. ఇంధనం ఉన్న కొద్ది బంకుల వద్ద వాహనాలు బారులు తీరాయి. కొన్నిచోట్ల టోకెన్లు ఇచ్చి పరిమితంగా పెట్రోల్ పంపిణీ చేయగా, మరికొన్ని చోట్ల ద్విచక్ర వాహనాలకు రూ.500, కార్లకు రూ.2000 చొప్పున కోటా విధించారు.

ప్రజలు ఆందోళన చెందాల్సిన

## అవసరం లేదు

- దేశంలో ఎల్పీజీ, పెట్రోల్, డీజిల్ నిల్వలు సరిపడా ఉన్నాయని స్పష్టీకరణ
- అత్యవసర రంగాలకు ఇంధన సరఫరాలో ఎలాంటి అంతరాయం ఉండదని హామీ


3


తెలంగాణ నూతన

## డీజీపీగా సీవీ ఆనంద్

- ఈ నెల 30న ఉద్యోగ విరమణ పొందనున్న శివధర్ రెడ్డి
- సీవీ ఆనంద్‌ను డీజీపీగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

**హైదరాబాద్,ఏప్రిల్28,(నిజం చెప్తుతాం)**



తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా సీవీ ఆనంద్ నియమితులయ్యారు. ప్రస్తుత డీజీపీ శివధర్ రెడ్డి ఈ నెల 30వ తేదీతో ఉద్యోగ విరమణ పొందనున్న నేపథ్యంలో, సీవీ ఆనంద్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ డీజీపీగా అర్హులైన ఐపీఎస్‌ల జాబితాను ఇటీవలే యూపీఎస్సీ రాష్ట్ర ప్రభుత్వానికి పంపించిన విషయం తెలిసిందే. ఈ జాబితాలో సీవీ ఆనంద్‌తో పాటు 1994 బ్యాచ్‌కు చెందిన వినాయక్ ప్రభాకర్ ఆప్టే, సౌమ్య మిశ్రా ఉన్నారు. ఈ ముగ్గురిలో సీనియర్ అయిన సీవీ ఆనంద్‌ను ప్రభుత్వం డీజీపీగా నియమించింది.

## భగ్గుమన్న క్రూడ్ ఆయిల్..

- పశ్చిమాసియా ఉద్రిక్తతలతో నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు
- అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు పెరగడంతో సెంటిమెంట్ కు విఘాతం

**ఇంటర్నెట్ డెస్క్,ఏప్రిల్28**

పశ్చిమాసియాలో నెలకొన్న రాజకీయ ఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు పెరగడంతో దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాల్లో ముగిశాయి. అమెరికా, ఇరాన్ మధ్య నెలకొన్న ప్రతిష్టంభనతో మదుపరులు అప్రమత్తంగా వ్యవహరించారు.

రాబోయేది

## మా ప్రభుత్వమే

- బీఆర్ఎస్ నేతల ఫోన్లు, ఇంటి ముందు కెమెరాలను హ్యాక్ చేస్తున్నారన్న హరీశ్
- బెంగళూరు నుంచి ప్రైవేట్ హ్యాకర్లను రప్పించారని ఆరోపణ



**హైదరాబాద్,ఏప్రిల్28,(నిజం చెప్తుతాం)**

బీఆర్ఎస్ అగ్ర నాయకులతో పాటు ఎమ్మెల్యేల ఫోన్లను, వారి ఇళ్ల ముందున్న సీసీ కెమెరాలను ప్రైవేట్ హ్యాకర్ల ద్వారా కొందరు ఐపీఎస్ అధికారులు హ్యాక్ చేస్తున్నారని మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన ఆరోపణలు చేశారు. కొందరు ఐపీఎస్ అధికారులు బెంగళూరు నుంచి ప్రైవేట్ హ్యాకర్లను రప్పించి తమ వ్యక్తిగత సంభాషణలు, సీసీ కెమెరాలను పర్యవేక్షిస్తున్నారని మండిపడ్డారు. చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తున్న అధికారులు రిటైర్ అయినా వదిలిపెట్టమని, రాబోయేది తమ ప్రభుత్వమేనని హెచ్చరించారు.

42% బీసీ రిజర్వేషన్లు

## అమలు చేయాలి

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య లేఖ**

**హైదరాబాద్,ఏప్రిల్28,(నిజం చెప్తుతాం)**



తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలను 42 శాతం బీసీ రిజర్వేషన్లతోనే నిర్వహించాలని రాజ్యసభ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఒక లేఖ రాశారు.

దయచేసి వ్యక్తిగతంగా

## చొరవ తీసుకోండి

**రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి బహిరంగ లేఖ**

**హైదరాబాద్,ఏప్రిల్28,(నిజం చెప్తుతాం)**

చర్లపల్లి నూతన రైల్వే టెర్మినల్, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ మౌలిక సదుపాయాలకు సంబంధించి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. ఈ పనుల నిమిత్తం గతంలో పలుమార్లు లేఖలు రాసినా అధికారుల నుంచి క్షేత్రస్థాయిలో ఎలాంటి పురోగతి లేదని పేర్కొన్నారు. “




పసిడి ప్రియులకు ఊరట

**తగ్గిన బంగారం, వెండి ధరలు**

**హైదరాబాద్,ఏప్రిల్28,(నిజం చెప్తుతాం)**



అంతర్జాతీయ మార్కెట్‌లో డాలర్ బలపడటం, గ్లోబల్ డిమాండ్ తగ్గడంతో ఈరోజు బంగారం, వెండి ధరలు భారీగా పతనమయ్యాయి. భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో బులియన్ మార్కెట్‌లో కొంతకాలంగా కొనసాగుతున్న ఒడుదొడుకులు తాజాగా ధరల తగ్గుదలకు దారితీశాయి.

# విశాఖ ఇకపై ‘ఏఐ పట్నం’

- చంద్రబాబుకు కేంద్రం హ్యాట్సాఫ్: అశ్వినీ వైష్ణవ్ ప్రసంగంలోని హైలైట్స్
- విశాఖపట్నంలో ‘గూగుల్ ఏఐ డేటా హబ్’కు శంకుస్థాపన
- డేటా సెంటర్ ను ప్రధాని త్వరలోనే ప్రారంభిస్తారన్న వైష్ణవ్

**అమరావతి,ఏప్రిల్28,(నిజం చెప్తుతాం)**




విశాఖపట్నంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ‘గూగుల్ ఏఐ డేటా హబ్’కు శంకుస్థాపన జరిగింది. ఈ డేటా హబ్ తో టెక్ రంగంలో ఏపీ రూపురేఖలు మారిపోనున్నాయి. శంకుస్థాపన కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ ఐటీ చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయంగా నిలిచిపోనుంది. ఈ సందర్భంగా కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ చేసిన ప్రసంగం రాష్ట్ర భవిష్యత్తుపై కేంద్ర ప్రభుత్వానికి ఉన్న నమ్మకాన్ని చాటిచెప్పిందిముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్, యువనేత లోకేశ్ కార్యదక్షత కలగలిసి విశాఖను ప్రపంచ ఐటీ పటంలో అగ్రస్థానంలో నిలపబోతున్నాయని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రశంసించారు. విశాఖలో గూగుల్ ఏఐ డేటా హబ్ శంకుస్థాపన వేదికగా ఆయన పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. “అప్పట్లో చంద్రబాబు నిర్మించిన సైబర్ టవర్స్ నేడు ఐటీ రంగానికి వెన్నెముకగా నిలిచాయి. ఇప్పుడు అదే స్ఫూర్తితో విశాఖలో నిర్మిస్తున్న ఏఐ డేటా హబ్ ప్రపంచస్థాయి నిపుణులను ఆకర్షిస్తుంది. ఆయన నిజమైన విజనరీ లీడర్” అని కొనియాడారు. ఐటీ మంత్రి నారా లోకేశ్ శక్తిసామర్థ్యాలను వైష్ణవ్ ప్రత్యేకంగా ప్రశంసించారు. ప్రాజెక్టుపై లోకేశ్‌కు ఉన్న స్పష్టత, సమస్యలను పరిష్కరించే తీరు యువ నాయకులకు ఆదర్శమని పేర్కొన్నారు. అలాగే కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్‌లు పార్లమెంట్‌లో ఏపీ గొంతుకగా నిలుస్తున్నారని మెచ్చుకున్నారు.




నేడే టెన్త్

## ఫలితాలు

- నేడు మధ్యాహ్నం 2 గంటలకు తెలంగాణ పదో తరగతి ఫలితాలు
- దాదాపు 5.15 లక్షల మంది విద్యార్థుల భవితవ్యం వెల్లడి
- ఈ ఏడాది కొత్తగా వాట్సాప్‌లోనూ ఫలితాలు తెలుసుకునే సౌకర్యం

**హైదరాబాద్,ఏప్రిల్28,(నిజం చెప్తుతాం)**

తెలంగాణలో పదో తరగతి పరీక్ష ఫలితాల కోసం ఎదురుచూస్తున్న లక్షలాది మంది విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు శుభవార్త. రాష్ట్రంలో పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాలు రేపు (బుధవారం) విడుదల కానున్నాయి. మధ్యాహ్నం 2 గంటలకు విద్యాశాఖ అధికారులు ఈ ఫలితాలను అధికారికంగా వెల్లడించనున్నారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాలను, పోరాటాలను ఆపలేరు: ఏఐవైఎఫ్

**-రాష్ట్రవ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ విద్యార్థి యువజన సంఘాల నాయకులను అర్ధరాత్రి నుంచి అరెస్టు చేస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్ ను ఖండిస్తున్నాం**

**-పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి**

**-విద్యార్థి నాయకుల అక్రమ అరెస్టులు ప్రజాస్వామ్య హక్కుల పై దాడి**

**-విద్యార్థులకు రావాల్సిన ఫీజు రియంబర్స్మెంట్స్ విడుదల చేయమంటే అరెస్టు చేయడం సరికాదు**

**-ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్**

వలిగొండ ఏప్రిల్ 28(నిజం చెబుతాం)రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో నేడు జరుగు హలో విద్యార్థి చలో సీఎం ఇంటికి కార్యక్రమానికి తరలి వెళ్లనున్న విద్యార్థులను పోలీసులు తెల్లవారి నుండి అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ మాట్లాడుతూ విద్యార్థులకు రావాల్సిన ఫీజు బకాయిలు విడుదల చేయమంటే అక్రమ అరెస్టు చేసి విద్యార్థి ఉద్యమాన్ని అణిచివేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని అన్నారు. తక్షణమే పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోతే విద్యార్థులను, యువత ఏకం చేసి రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధమవుతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్ర వ్యాపితంగా పెండింగ్లో




ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయకుండా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్ర ఈ రాష్ట్ర ప్రభుత్వం చేసిందని ఆయన మండిపడ్డారు. తక్షణమే పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్స్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆయనతోపాటు ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు మారోజు నరసింహ చారి, కార్యదర్శి సుద్దాల సాయికుమార్, లను కూడా అరెస్టు చేశారు.

# ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో పట్టణంలో నీటి సమస్య లేకుండా చేస్తాం...

**- భువనగిరి మున్సిపల్ వైస్ చైర్ పర్సన్,పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు,**

**- 22వ వార్డు కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: 28(నిజం చెపుతాం)భువనగిరి పట్టణ పరిధిలోని స్థానిక 22వ వార్డు ఇందిరా నగర్ లో నూతన వాటర్ ట్యాంకు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భువనగిరి పురపాలక సంఘం వైస్ చైర్ పర్సన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు విచ్చేసి పనులను ప్రారంభించడం జరిగింది. అనంతరం ఆమె మాట్లాడుతూ...పనులు త్వరగా పూర్తి చేయాలని అలాగే వేసవిని దృష్టిలో పెట్టుకుని పట్టణంలో నీటి సమస్య రాకుండా చూడాలని ఎమ్మెల్యే ఆదేశించారని,వారి సహకారంతోనే భువనగిరి పట్టణంలో ఎన్నో అభివృద్ధి పనులు



జరుగుతున్నాయని అన్నారు. 22వ వార్డు కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్ మాట్లాడుతూ...వార్డు ప్రజల తరపున ఎమ్మెల్యేకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఏఈ సురేష్,చక్రపాణి,యాదగిరి,జాలిగం శివ,మనీష్, వరుణ్,ఉమా మహేష్,భారతి,దినేష్,మహేందర్,మని,శివతేజ తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు మండలంలో పేదల సమస్యలపై సిపిఎం ధర్నా

ఆలేరు ఏప్రిల్ 28 (నిజం చెపుతాం)అర్హులైన పేదలందరికీ ఇండ్లు,ఇళ్ల స్థలాలు,పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సిపిఎం ఆలేరు మండల,పట్టణ కమిటీల ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం మాట్లాడుతూ మండలంలో సిపిఎం పోరుబాట కార్యక్రమం సందర్భంగా గ్రామాలు,పట్టణాల్లో ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను అధ్యయనం చేసినట్లు తెలిపారు. ప్రజలకు సంబంధించిన వ్యక్తిగత సమస్యలతో పాటు మౌలిక వసతుల లోపాలపై కూడా సమగ్రంగా అధ్యయనం చేసినట్లు పేర్కొన్నారు. మండలంలో అనేకమంది పేదలు సొంత ఇళ్లు లేక అద్దె ఇళ్లలో నివాసం ఉంటూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,చాలీచాలని ఇళ్లలో జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ ఇండ్లు,ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. వెంటనే అర్హులైన వారందరికీ ఇండ్లు,ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే వృద్ధాప్య, వితంతు,ఒంటరి మహిళలు,బీడీ కార్మికులు వంటి అనేకమంది



పేదలు సంవత్సరాలుగా పెన్షన్లు లేక ఇబ్బందులు పడుతున్నారని,వారికి వెంటనే పెన్షన్లు మంజూరు చేయాలని కోరారు. మౌలిక వసతుల పరంగా కూడా ప్రభుత్వం విఫలమైందని,మండలంలోని అనేక గ్రామాలు రోడ్లు లేక ఇబ్బందులు పడుతున్నాయని,గుంతల మయమైన రహదారులతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఆలేరు మున్సిపాలిటీ నుండి శర్బనాపురం,మంతపురి గ్రామాలకు వెళ్లే మార్గంలో ఈదుల వాగు,పితిరి వాగులపై లో లెవెల్ బ్రిడ్జిలు ఉండటంతో వర్షాకాలంలో రాకపోకలు నిలిచిపోతున్నాయని,వెంటనే హై లెవెల్ బ్రిడ్జిలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఆలేరు పట్టణ అభివృద్ధికి ఆటంకంగా ఉన్న పెద్దవాగుపై ఉన్న బ్రిడ్జిని వెడల్పు చేయాలని, అది ప్రమాదకరంగా మారి అనేక ప్రమాదాలకు కారణమైందని,ప్రజల ప్రాణాలకు ముప్పుగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బ్రిడ్జి మార్గం ద్వారా ప్రభుత్వ ఆసుపత్రి,ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లాల్సి వస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అలాగే ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి చేసి వంద పడకల ఆసుపత్రిగా విస్తరించాలని,స్థానిక ప్రజల వైద్య అవసరాలను తీర్చే విధంగా సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలపై స్థానిక తహసిల్దార్కు మెమోరాండం సమర్పించారు. భవిష్యత్తులో సమస్యలు పరిష్కారం కాకపోతే ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున పోరాటం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఎంఏ ఇక్బాల్, మండల కార్యదర్శి దూపటి వెంకటేష్, లావుడియా రాజు, సూదగాని సత్యరాజయ్య, జూకంటి పౌలు, మోరీగాడి రమేష్, సంగి రాజు, పిక్క గణేష్, మిట్ట శంకరయ్య, వడ్డేమాన్ బాలరాజు, బొమ్మకంటి లక్ష్మీనారాయణ, కారే రాజు, కోలా సదానందం, మద్య బోయిన ఉప్పలయ్య, సాయిని కళ్యాణ్, ఎక్కాలు దేవ్, భాస్కర్, చెక్కిళ్ల అంజమ్మ, జూకంటి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరం

సంస్థాన్ నారాయణపురం,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్పోర్ట్స్ క్లబ్ నారాయణపురం,జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగా ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని మే 1 వ తేదీ నుండి మే 31వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని స్పోర్ట్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు సిలివేరు సైదులు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మే 1వ తేదీ నుండి మే 31వ తేదీ వరకు ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు సాయంత్రం నాలుగు గంటల నుండి 6 గంటల వరకు టైక్వాండో,యోగ,అథ్లెటిక్స్ విభాగాలలో 8 నుండి 14 సంవత్సరాలలోపు బాల,బాలికలకు ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నామని ఈ అవకాశాన్ని బాలబాలికలు ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ క్లబ్ బలగొని యాదయ్య,స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు బద్దుల మురళి యాదవ్,సికిలమెట్ల ప్రభాకర్,శ్రావణ్,దోమలపల్లి కిరణ్,శివ,లక్ష్మణ్,సురేష్,సందీప్, యశ్వంత్ కుమార్ యాదయ్య,శంకర్, తదితరులు,పాల్గొన్నారు.




# భువనగిరిలో బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ల కీలక సమావేశం



**- చేన్న స్వాతి మహేష్ ఫ్లోర్ లీడర్గా ఏకగ్రీవ ఎంపిక**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: ఏప్రిల్ 28(నిజం చెపుతాం)భువనగిరి పట్టణ కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కౌన్సిలర్ల ముఖ్య సమావేశం ఘనంగా నిర్వహించారు. భువనగిరి మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పైళ్ల శేఖర్ రెడ్డి ఆదేశానుసారం ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు చేన్న స్వాతి మహేష్,నాకోటి నగేష్,చీమల రాజు,ఏలే భువనేశ్వరి శివ సమావేశంలో పాల్గొని చర్చల అనంతరం,చేన్న స్వాతి మహేష్ ని మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పార్టీ బలోపేతానికి,ప్రజాసేవలో మరింత చురుకుగా పని చేయాలని నాయకులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అనంతరం నూతన ఫ్లోర్ లీడర్కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య,పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ కుశంగల ఎల్లమ్మరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎనిమరేటర్లు, సూపర్వైజర్లకు జనాభా గణనపై ప్రత్యేక శిక్షణ

ఆలేరు ఏప్రిల్ 28 (నిజం చెపుతాం)జిల్లా కలెక్టర్ మరియు జిల్లా సెన్సెస్ అధికారుల ఆదేశాల మేరకు జనాభా గణన-2027కు సంబంధించి ఎనిమరేటర్లు మరియు సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమం మంగళవారం ఆలేరు పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని దూడల వెంకటేష్ మరియు తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో సమర్థవంతంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎనిమరేటర్లు,సూపర్వైజర్లకు జనాభా గణన ప్రక్రియపై సమగ్ర అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరించే విధానం,సమాచారాన్ని ఖచ్చితంగా నమోదు చేయడం,డిజిటల్ పద్ధతుల్లో డేటా ఎంట్రీ,ప్రజలతో సమన్వయం సాధించడం వంటి అంశాలపై విస్తృతంగా శిక్షణ అందించారు. అధికారులు మాట్లాడుతూ జనాభా గణన దేశ అభివృద్ధికి కీలకమైందని,ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు,ప్రణాళికల రూపకల్పనలో ఇది ప్రధాన పాత్ర పోషిస్తుందని తెలిపారు. కాబట్టి ప్రతి ఎనిమరేటర్ తన బాధ్యతను నిబద్ధతతో,నిజాయితీతో నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్పర్సన్ బీజన బాలమణి భాస్కర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ జనాభా గణనలో సేకరించే సమాచారం భవిష్యత్తు అభివృద్ధి కార్యక్రమాలకు దారిదీపంగా నిలుస్తుందని





పేర్కొన్నారు. కమిషనర్ కె.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సిబ్బంది సమన్వయంతో పని చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అలాగే మేనేజర్ జగన్ మోహన్ మరియు మున్సిపల్ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొని తమ సహకారాన్ని అందించారు. శిక్షణ కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో సజావుగా కొనసాగింది. జనాభా గణన-2027ను విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు,సిబ్బంది సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# 108 మేనేజర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ఆలేరు ఏప్రిల్ 28 (నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 108 అంబులెన్స్ సేవల విభాగంలో జిల్లా మేనేజర్ (ఈ.ఎం.ఈ) ఖాళీ పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రోగ్రామ్ మేనేజర్ షేక్ సలీం తెలిపారు. ఈ నియామకాలు ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నల్గొండ,సూర్యాపేట,యాదాద్రి భువనగిరి జిల్లాలకు సంబంధించినవిగా ఉంటాయని ఆయన వెల్లడించారు. ఈ పోస్టులకు బీటెక్ మెకానికల్ పూర్తి



చేసి,మొబైల్/ఆటోమొబైల్ రంగంలో కనీసం 3 సంవత్సరాల అనుభవం కలిగిన అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు నల్గొండ ఎమ్మార్వో కార్యాలయం పరిధిలోని 108 కార్యాలయంలో నిర్వహించబడే ఇంటర్వ్యూకు హాజరుకావాలని సూచించారు. ఈ ఉద్యోగాలు వైద్య సేవల రంగానికి సంబంధించినవిగా ఉండటంతో,సేవా భావం కలిగిన విద్యావంతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఇంటర్వ్యూ వివరాలు:తేదీ:నేడు తేదీ (బుధవారం)స్థలం: నల్గొండ ఎమ్మార్వో ఆఫీస్ వద్ద 108 కార్యాలయం వద్ద,మరిన్ని వివరాల కోసం ఈ న ం బ ం ్ న ు సంప్రదించవచ్చు:9154865020,అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

# పుట్టినరోజు వేడుకలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్

సంస్థాన్ నారాయణపురం,ఏప్రిల్ 28,(నిజం చెపుతాం):నల్లగొండ పట్టణంలోని విస్టా గ్రాండ్ హోటల్లో రెడ్డిమల్ల గాలయ్య మనవడు లక్షిత్ ఆర్య మొదటి పుట్టినరోజు వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ పుట్టినరోజు వేడుకకు కుటుంబ సభ్యులతో కలిసి హాజరై చిన్నారి ఆశీర్వదించారు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్. ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు,అభిమానులు, తదితరులు,పాల్గొన్నారు.



# భేటీ బచావో- భేటీ పడవో అవగాహనా సదస్సు



డిండి ఏప్రిల్ 28, నిజంచెపుతాం:డిండి మండల కేంద్రములో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ రోజు డిండి వెలుగు ఆఫీస్ లో బేటి బచావో బేటి పడావో కార్యక్రమంనిర్వహించాడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు డిండి సెక్టార్ సూపర్ వైజర్ ఎం.రేణుక కిషోర్ బాలికలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి వివరించడం జరిగిందికిషోర బాలికలకు 18 సంవత్సరాలు నిండే అంతవరకు పెళ్లిళ్లు చేసుకోకూడదు స్మార్ట్ ఫోన్లను ఎక్కువగా వాడకూడదు ఫేస్ బుక్ లో,ఇన్స్టాగ్రామ్ రీల్స్ చేయడం వల్ల మీరూ ఇబ్బందిలకు గురి అయితారు కిషోర బాలికలు వ్యక్తిగత శుభ్రత గురించి మరియు పోషక విలువల గురించి వివరించడం జరిగింది ప్రభుత్వం అనే బాలికలకు అనేక రకాల విద్యా అవకాశాలు కల్పిస్తున్నది అన్ని హాస్టల్ వసతులు ఫ్రీ ఎడ్యుకేషన్ ఉపయోగించుకోవాలని తెలియపరచడం జరిగింది ఈ కార్యక్రమంలో టీచర్లు మంగమ్మ సత్యవాణి చంద్రకళ లావణ్య ఆయా లు పార్వతమ్మ సైదమ్మ కిషోర బాలికలు,వి ఓ ఏ లు మణెమ్మ ఫరీదా, అనిత పాల్గొన్నారు



# ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు- పెట్రోలియం శాఖ సూచన

మొదటిపేజీ తరువాయి..

పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో దేశంలో ఇంధన ధరలు పెరుగుతాయనే ఆందోళనలపై కేంద్ర ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. ప్రస్తుతానికి పెట్రోల్, డీజిల్ రిటైల్ ధరలను పెంచే ప్రతిపాదన ఏదీ లేదని మంగళవారం స్పష్టం చేసింది. ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చిందిఈ విషయంపై కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ సుజాత శర్మ మాట్లాడుతూ.. అంతర్జాతీయ మార్కెట్లలో పరిణామాలను ప్రభుత్వం నిశితంగా గమనిస్తోందని తెలిపారు. "దేశంలో ఎల్పీజీ, పెట్రోల్, డీజిల్ సరిపడా పరిమాణంలో అందుబాటులో ఉన్నాయి. ధరలు పెరగలేదు. కాబట్టి ఎవరూ ఆందోళన చెందవద్దు," అని ఆమె విజ్ఞప్తి చేశారు.పశ్చిమాసియా సంక్షోభం కారణంగా ముడి చమురు, ఎల్పీజీ, పీఎన్జీ దిగుమతులపై ప్రభావం పడిన మాట వాస్తవమేనని, అయితే సరఫరాలో అంతరాయాలు కలగకుండా చర్యలు తీసుకున్నామని శర్మ వివరించారు. గృహ వినియోగదారులకు, రవాణాకు ఉపయోగించే సీఎన్జీకి 100 శాతం సరఫరాను నిర్ధారించినట్లు తెలిపారు. వాణిజ్య ఎల్పీజీ సరఫరాపై పాక్షిక ప్రభావం పడినా, ప్రస్తుతం 70 శాతానికి పునరుద్ధరించామని, ఆసుపత్రులు, విద్యా సంస్థల వంటి కీలక రంగాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు.వలస కార్మికులు ఎక్కువగా ఉపయోగించే 5 కిలోల ఎల్పీజీ సిలిండర్ల సరఫరాను దాదాపు రెట్టింపు చేసినట్లు ఆమె వెల్లడించారు. ఫార్మా, స్టీల్, వ్యవసాయం వంటి కీలక పరిశ్రమలకు ఇంధన కొరత రాకుండా చూస్తున్నామని ప్రభుత్వం హామీ ఇచ్చింది.

## వనపర్తి జిల్లా ఇన్‌చార్జ్ ఎస్పీని కలిసిన వనపర్తి అదనపు ఎస్పీ



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 28 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్)గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రాజేష్ మీనా, ఐపీఎస్.మంగళవారం రోజు నారాయణపేట్ జిల్లా పోలీసు కార్యాలయంలో వనపర్తి జిల్లా ఇన్‌చార్జ్ ఎస్పీ శ్రీ డా.వినీత్, ఐపీఎస్. ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ. అదనపు ఎస్పీ కి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ ఎస్పీ మాట్లాడుతూ,. పోలీస్ శాఖపై ప్రజలు ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సమర్థవంతమైన సేవలను అందించాలని సూచించారు.శాంతి భద్రతల పరిరక్షణలో నిబద్ధతతో పనిచేసి, ప్రజల సమస్యల పరిష్కారంలో సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని ఆయన అన్నారు.

## అనాధ పిల్లలకు పండ్లను పంపిణీ చేసిన ఎస్సై బండి మోహన్




హుజూర్నగర్, ఎయిర్టెల్ 28 నిజం చెపుతాం : ఖాకీ చొక్కా వెనుక ఉన్న ఉదారత ఉంటుందని హుజూర్ నగర్ ఎస్సై బండి మోహన్ చాటుకున్నాడు. కేవలం శాంతిభద్రతల పరిరక్షణే కాదు, సామాజిక బాధ్యతలోనూ తాము ముందుంటామని మంగళవారం శ్రీనగర్ కాలనీలోని జిప్సీ అనాథ ఆశ్రమాన్ని సందర్శించిన ఎస్ఐ అక్కడి పిల్లలతో కాసేపు సరదాగా గడిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. పిల్లలు బాగా చదువుకుని, ఆత్మవిశ్వాసంతో భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. పోలీసు అధికారి చూపిన ఈ చొరవపై ఆశ్రమ నిర్వాహకులు, స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.

## జిల్లాలో కిశోరి వికాసం కార్యక్రమాలు ప్రణాళిక ప్రకారం నిర్వహించాలి..

**- జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్.**







కాకినాడ, ఏప్రిల్ 28 (నిజం ప్రతినిధి): బాలికల సాధికారిత, భద్రత, విద్యా, నైపుణ్యాల అభివృద్ధి లక్ష్యంగా వివిధ అంశాలపై కిశోరి బాల బాలికలకు విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మంగళవారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్.. కిశోరి వికాసంపై జిల్లా స్థాయి సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయన మాట్లాడుతూ.. కిశోరి వికాసం కార్యక్రమాన్ని ప్రణాళిక ప్రకారం నిర్వహించాలన్నారు. కిశోరి బాల బాలికల సమగ్ర అభివృద్ధి కోసం అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సమిష్టిగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. కిషోరి వికాసం వేసవి సమావేశాలు కౌమార బాలికలు మరియు కౌమార బాలురకు అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో గ్రామ మరియు వార్డ్ స్థాయిల్లో వారంలో మంగళవారం శుక్రవారం రెండు రోజులలో నిర్వహించాలన్నారు. మే 01 నుంచి జూన్ 10వ తేదీ వరకు ఈ కార్యక్రమాలు జావుగా నిర్వహించాలన్నారు. సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టి తల్లిదండ్రులు కౌమార బాలబాలికలు ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకునేలా చూడాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. జిల్లాలో కిషోరి వికాసం కార్యక్రమాలు విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా ఆరోగ్యం, పోషణ, వ్యక్తిత్వ వికాసం, విద్యా ప్రాముఖ్యత, లైంగిక, బాల్య వివాహాల నివారణ, బాలల రక్షణ వంటి అంశాలపై ప్రత్యేకంగా చర్చించి అవగాహన కార్యక్రమాలు గ్రామ, వార్డు స్థాయిలో 11సంవత్సరాలు వయస్సు నుండి 18 సంవత్సరాల వయస్సు గల కౌమార బాల బాలికలకు అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. సమావేశంలో ఐసీడీఎస్ పీడీ సీహెచ్ లక్ష్మి, జిల్లా పరిషత్ సీఈవో లక్ష్మణ రావు, జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేష్, జిల్లా బాలల పరిరక్షణ అధికారి సీహెచ్ వెంకట రావు, వివిధ శాఖల అధికారులు, ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీవోలు, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్లైన్ సిబ్బంది ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 30 న మోడరన్ విద్యాసంస్థలలో స్కాలర్షిప్ అవేర్నెస్ ప్రోగ్రామ్-, జి. వి. రావు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం) చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో.. ఏప్రిల్ 28..నిజం చెపుతాం న్యూస్ మోడరన్ విద్యాసంస్థలలో ఈ నెల 30 న (గురువారం) ఉదయం స్కాలర్షిప్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించనున్నట్లు మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు తెలిపారు. ఈ స్కాలర్షిప్ అవేర్నెస్ ప్రోగ్రామ్ ద్వారా రిలయన్స్,ఎయిర్టెల్ హెచ్డీఎఫ్సి, ఇన్ఫోసిస్,లెగ్రాండ్ వంటి ప్రముఖ సంస్థలు అందించే ప్రైవేటు స్కాలర్షిప్ సమాచారం అందజేయబడుతుందని రావు పేర్కొన్నారు. ఈ స్కాలర్షిప్ ద్వారా బీటెక్, ఎంబీబీఎస్, డిగ్రీ జాయిన్అయ్యే విద్యార్థులకు సంవత్సరానికి 30 వేల నుండి రెండు లక్షల వరకు ఆర్థిక సహాయం లభిస్తుందన్నారు.అనంతరం ప్రిన్సిపాల్ సిహెచ్ రాజేష్ మాట్లాడుతూ.. ఈ స్కాలర్షిప్ అవేర్నెస్ ప్రోగ్రాంలో పాల్గొనటానికి ఈ సంవత్సరం మార్చిలో ఇంటర్ సెకండియర్ పరీక్షలు రాసి 950 మార్కులు దాటిన విద్యార్థులు అర్హులని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా స్కాలర్షిప్ కి అప్లై చేసే విధానం, అవసరమైన అర్హతలు విద్యార్థులకు లభించే ప్రయోజనాలతో పాటు పలు విషయాలపై అవగాహన కల్పించబడుతుందని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు ఉపకరించే ఈ కార్యక్రమాన్ని అర్హత గల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని రావు ఈ సందర్భంగా సూచించారు. మరిన్ని వివరాలకు 9848783737 ఫోన్ నెంబరు ని సంప్రదించాలని పేర్కొన్నారు.



## ఈవీఎం గోదామును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హారేంధిర ప్రసాద్..





కాకినాడ, ఏప్రిల్ 28 (నిజం ప్రతినిధి): కాకినాడ కలెక్టర్ కార్యాలయం వద్దనున్న ఈవీఎం, వీవీపాట్స్ గోదామును మంగళవారం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్.. జిల్లా రెవెన్యూ అధికారి డా.టి.తిప్పేనాయక్ ఇతర రెవిన్యూ, ఎన్నికలు, పోలీస్ శాఖల అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఈవీఎం, వీవీపాట్స్ గోదాము భద్రతకు చేపడుతున్న చర్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈవీఎం, వీవీపాట్స్ భద్రతకు పటిష్ట చర్యలు చేపట్టాలని రెవెన్యూ,ఎన్నికల శాఖల అధికారులను ఆదేశించారు. ఈవీఎం గోదాము పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని అధికారులకు సూచించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెల ఈవీఎం గోదామును తనిఖీ చేసి, నివేదిక పంపిస్తున్నామన్నారు. ఈ పరిశీలనలో ఆయన వెంట వెంట కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లి బాబు, కాకినాడ పట్టణ తహసీల్దార్ వి. జితేంద్ర, కలెక్టరేట్ ఎన్నికల విభాగం డీటి ఎం.జగన్నాథం ఇతర అధికారులు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ తో కలిగే దుష్ప్రభావాలపై విస్తృత ప్రచారం చేయాలి





**అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

వేములవాడ ఏప్రిల్ 28 (నిజంచెపుతాం )మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై అదనపు కలెక్టర్, అదనపు ఎస్పీ చంద్రయ్య, వివిధ శాఖల అధికారులతో సమీక్షజిల్లాలో డ్రగ్స్, మాదక ద్రవ్యాల వినియోగంతో దుష్ప్రభావాలపై విస్తృత ప్రచారం చేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. జిల్లాలో మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై అదనపు ఎస్పీ చంద్రయ్యతో కలిసి సంబంధిత అధికారులతో జిల్లాస్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం నిర్వహించారు.జిల్లా నార్కోటిక్ కంట్రోల్హెసమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్డీపీఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలపై ప్రచారంలాంటి పలు అంశాలపై చర్చించారు.హొ
అనంతరం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలనీ వైద్యారోగ్య శాఖ అధికారులను ఆదేశించారు.
రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో డీ అడిక్షన్ కౌన్సెలింగ్ కేంద్రం ప్రారంభించామని, డ్రగ్స్ బాధితులకు చికిత్స, కౌన్సెలింగ్ పూర్తి స్థాయిలో అందిస్తున్నామని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు.అదనపు ఎస్పీ చంద్రయ్య మాట్లాడుతూ.. గంజాయి అరికట్టేందుకు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తు న్నామని, అదే సమయంలో డ్రగ్స్, గంజాయి వల్ల కలిగే నష్టాలపై పోలీస్, ఎక్సైజ్, విద్యాశాఖ, వైద్య శాఖ ఆధ్వర్యంలో ప్రచారం చేస్తున్నామన్నారు.వివిధ షాపులలో నిరంతరం ఆకస్మిక తనిఖీలు చేస్తున్నామని ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష పేర్కొన్నారు.సమావేశంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, ఎక్సైజ్ అధికారి శ్రీనివాసరావు, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, జిల్లా వైద్యాధికారి రజిత, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## పర్వతగిరి మండలంలోని కల్లెడ ,అన్నారం పెద్ద తండా గ్రామాలలో మాజీ రైతుబంధు మండల అధ్యక్షులు చిన్నపాక శ్రీనివాస్ పరామర్శ



పర్వతగిరి నిజం న్యూస్ పర్వతగిరి మండలం, కల్లెడ డీలర్ దాడి బిక్షపతి దశదినకర్మ హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. అన్నారం పెద్దతండా కు చెందిన మాజీ జడ్పిటిసి లునవత్ కమల పంతులు గారి తండ్రి కీ"శే లునవత్ ధన్ సింగ్ ఇటీవల పరమపదించారు. ఈ విషాద వార్త తెలిసి, నేడు వారి నివాసానికి వెళ్లి, ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా బిసి నాయకులు చీమల బిక్షపతి, బాల్య ఎర్రప్ప వెంకటయ్య . బాల్య రాజు. ఆదోండ సంపత్ . ఎర్రబోయిన సంపత్ .దాడి రమేష్ .పిట్టల రాజు ముదిరాజ్, బిఆర్ఎస్ పార్టీ మండల సోషల్ మీడియా కన్వీనర్ బొట్ల భాస్కర్ , సీనియర్ నాయకులు నీలం శ్రీనివాస్ . నరకుడు రవీందర్., దాడి కుమారస్వామి. భాస్కర్ . బాల్య సాయిలు. ఇజ్జగిరి గణేష్ . చీనూరి సారయ్య. చిరుత ఉప్పలయ్య.తదితరులు ఉన్నారు.

## వడదెబ్బతో మృతి చెందిన కొమరయ్య కుటుంబానికి 10 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలి -- తేజావత్ వాసు నాయక్ డిమాండ్




నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఏప్రిల్ 28(నిజం న్యూస్ )నర్సంపేట పట్టణంలోని లంబాడి హక్కుల పోరాట సమితి డివిజన్ కార్యాలయంలో డివిజన్ అధ్యక్షుడు అజ్మీర శంకర్ నాయక్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్ మాట్లాడారు.
నర్సంపేట మున్సిపాలిటీ 16వ వార్డులోని నాగుర్లపల్లి గ్రామానికి చెందిన ఎల్లబోయిన కొమరయ్య (54), తండ్రి మంకయ్య, నిన్న ఉదయం గొర్రెలను మేపడానికి ఇంటి నుండి బయలుదేరి వెళ్లారు. తీవ్రమైన ఎండ మరియు వేడి గాలుల కారణంగా నీళ్లు దొరకక వడదెబ్బకు గురై ఇంటికి తిరిగి వచ్చిన అనంతరం కుప్పకూలి మరణించారు.
ఈ ఘటనపై స్పందించిన తేజావత్ వాసు నాయక్, మృతుడి కుటుంబాన్ని స్థానిక ఆర్డీవో, తహసీల్దార్‌లు వెంటనే పరామర్శించి, రాష్ట్ర ప్రభుత్వం రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.
అలాగే, నర్సంపేట నియోజకవర్గంలోని రైతులు, గొర్రెల కాపరులు, పశుపాలకులు ఏప్రిల్--మే నెలల్లో తీవ్ర ఎండలు ఉండే కారణంగా ఉదయం 10 గంటలలోపు తమ పనులు ముగించుకుని ఇంటికి చేరుకోవాలని సూచించారు. వేడి గాలుల ప్రభావంతో వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు.
ఈ సమావేశంలో నిమ్మల శ్రీనివాస్ యాదవ్, కట్ల రాజు గౌడ్, కందికొండ శ్రీధర్, దామెర రాజు వికాస్, పెండ్యాల రాజు, కీర్తి యాకయ్య, విరేశ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేకి మోడీ తెచ్చిన 4 లేబర్ కోడ్ ల రద్దుకై సంఘటితంగా ఉద్యమించాలి

**ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని (మేడే ను) గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించుకోవాలి**

**సిఐటియు మండల కార్యదర్శి జమ్ముల శ్రీనివాస్.**



మహబూబాబాద్ తొర్రూరు ఏప్రిల్ 28 (నిజ చెపుతాం)కార్మిక వ్యతిరేకి మోడీ తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయడానికి అసంఘటిత సంఘటిత కార్మికులందరూ ఉద్యమాలకు సిద్ధం కావాలని... ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే ను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించి కార్మిక రంగం అంటే మోడీ ప్రభుత్వానికి రుచి చూపించాలని తొర్రూరు సిఐటియు మండల కార్యదర్శి జమ్ముల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు పల్లెల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన అన్ని రంగాల కార్మికుల సమావేశంలో జమ్ముల శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కూడా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తానని అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం మూడు సంవత్సరాలు కావస్తున్న నేటికీ సంక్షేమ బోర్డు ఊసే ఎత్తడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వమేమో కార్మికుల బలిదానాలతో సాధించుకున్న చట్టాలను రద్దు చేసే దిశగా 4 లేబర్ కోడ్ చట్టాలను అమలు చేసిందని నరేంద్ర మోడీ ప్రభుత్వానికి ప్రపంచ కార్మిక దినోత్సవం నాటి నుండి మేడే అమరవీరుల స్ఫూర్తితో నూతన లేబర్ కోడ్ చట్టాలను రద్దు చేసేంతవరకు విడతల వరీగా ఉద్యమాలకు సిద్ధం కావాలని అన్ని రంగాల కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంగం మండల ఉపాధ్యక్షులు మారిపల్లి నాగన్న, కోశాధికారి ఈసంపల్లి యాకన్న, పెయింటర్స్ వర్కర్స్ యూనియన్ తొర్రూరు మండల కార్యదర్శి మంగళపల్లి శోభన్, డ్రిల్లింగ్ మిషన్ యూనియన్ మండల అధ్యక్షులు సూర యాకన్న, కార్మికులు బావ్ సింగ్, తిమ్మిడి రవి, గాలిముట్టి చిన్నబాబు, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# దేవని మనీషా మాదిగ ని సన్మానించిన బీసీ సమాజ్.

జడ్చర్ల ఏప్రిల్ 28, (నిజం చెపుతాం)జాతీయ మానవ హక్కులు మరియు సామాజిక న్యాయ సంఘం వనపర్తి జిల్లా చైర్ పర్సన్ (మహిళా విభాగం) ఎన్నికైన సందర్భంగా మంగళవారం వనపర్తి లో కలిసి ఘనంగా సన్మానించిన బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు మోడల శ్రీనివాస్ సాగర్.ఈ సందర్భంగా శ్రీనివాస్ సాగర్ మాట్లాడుతూ సమాజంలో ఎక్కడ అక్రమాలు, అన్యాయం జరిగినా.. వ్యక్తులు ఎలాంటి స్థాయిలో ఉన్న నిలదీసి బాధితుల తరపున పోరాడి వారికి న్యాయం చేసే దిశగా జాతీయ మానవ హక్కులు సామాజిక న్యాయ సంఘం ఎల్లవేళలా కృషి చేయాలని ఆయన కోరారు.



# డిప్యూటీ సీఎం కలిసిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

జడ్చర్ల ఏప్రిల్ 28, (నిజం చెపుతాం)ఉదండాపూర్ భూనిర్వాసితుల పరిహారం విడుదలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డిమిగిలిన ₹200 కోట్లను వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తిఎస్ డి ఎఫ్, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు మంజూరు చేయాలని అభ్యర్థనఉదండాపూర్ భూనిర్వాసితులకు రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడతలో ప్రకటించిన మొత్తం ₹350 కోట్ల పరిహారంలో భాగంగా గత నెలలో ₹150 కోట్లు విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మిగిలిన ₹200 కోట్లను తక్షణం విడుదల చేయాలని



శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి మంగళవారం రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ని సచివాలయంలో కలిసి కోరారు. అలాగే నియోజకవర్గ అభివృద్ధి పనులు వేగవంతం కావాలంటే ఎస్ డి ఎఫ్ మరియు ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను కూడా వెంటనే మంజూరు చేయాలని మంత్రిని అభ్యర్థించారు.

దీనిపై మంత్రి భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించి, అంశాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్. మజ్జిగ ప్యాకెట్లు పంపిణి సర్పంచ్ బిల్లా యాదగిరి



వేలేరు ఏప్రిల్ 28(నిజంన్యూస్) హన్మకొండ జిల్లా వేలేరు మండలం కేంద్రంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి పనిచేస్తున్న ప్రజలకు వేసవికాలంలో పాటించవలసిన జాగ్రత్తలను తెలిపి వారికి మజ్జిగ ప్యాకెట్లు మరియు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేసిన చేసిన బిల్లా యాదగిరి వేలేరు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మరియు సర్పంచ్ వేలేరు మేజర్ గ్రామపంచాయతీ ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ త్వరలో ఉపాధి హామీ కూలి డబ్బులు అకౌంట్లో జమ అవుతాయని, వేసవికాలం దృష్టిలో పెట్టుకొని జాగ్రత్తలు పాటించాలని, అవసరమైన ఏర్పాట్లను చేస్తానని, అనంతరం గ్రామ ప్రజలను గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకుని త్వరలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన సర్పంచ్ , ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సంపత్ కుమార్ , ఉపాధిహామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు పని చేస్తున్న ప్రజలకు వేసవికాలంలో పాటించవలసిన జాగ్రత్తలను తెలిపి వారికి మజ్జిగ ప్యాకెట్లు మరియు ఓఆర్ఎస్ ప్యాకెట్లను బిల్లా యాదగిరి వేలేరు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మరియు సర్పంచ్ వేలేరు మేజర్ గ్రామపంచాయతీ ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ త్వరలో ఉపాధి హామీ కూలి డబ్బులు అకౌంట్లో జమ అవుతాయని, వేసవికాలం దృష్టిలో పెట్టుకొని జాగ్రత్తలు పాటించాలని, అవసరమైన ఏర్పాట్లను చేస్తానని, అనంతరం గ్రామ ప్రజలను గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకుని త్వరలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన సర్పంచ్ ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సంపత్ కుమార్ , ఉపాధిహామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాజీ జడ్పీటీసీ మేడిశెట్టి రాములు కాంగ్రెస్ లో చేరిక

పర్వతగిరి నిజం న్యూస్ మండల కేంద్రానికి చెందిన సీనియర్ రాజకీయ వేత్త, మాజీ జడ్పీటీసీ మేడిశెట్టి రాములు బీఆరెస్ ను వీడి హస్తం గూటికి చేరారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అద్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు వరంగల్ జిల్లా పార్టీ అద్యక్షులు మహ్మద్ అయూబ్ ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ హరిజన గిరిజన అట్టడుగు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం రేవంత్ రెడ్డి ప్రజాప్రభుత్వం చేస్తున్న కృషిని చూసి, శాసన సభ్యులు కేఆర్ నాగరాజు వర్ధన్నపేటలో చేస్తున్న శాశ్వత అభివృద్ధి ని చూసి నిమ్న జాతుల అభివృద్ధి కొరకు పాటుపడాలని నిర్ణయం తీసకొని కాంగ్రెస్ పార్టీ లో చేరుతున్నట్లు ఆయన తెలిపారు.ఎన్నో ఏళ్లుగా మాజీమంత్రి దయాకరరావు అడుగు జాడల్లో నడిచినప్పటికీ, చేదోడు వాదోడుగా పని చేసినప్పటికీ ఆయనకు కనికరం లేదన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, నియోజకవర్గ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, జిల్లా సీనియర్ నాయకులు కరాటే ప్రభాకర్, చీటుకూరి అశోక్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు



# ఎలుకగూడెం సర్పంచ్‌పై దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

**తెలంగాణ రజక వృతి దారుల సంఘం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య డిమాండ్**



మహబూబాబాద్ తొర్రూరు ఏప్రిల్ 28(నిజం చెపుతాం) చౌదరిగూడెం మండలం ఎలుకగూడెం గ్రామ సర్పంచ్ చాకలి బందయ్యపై జరిగిన దాడి ఘటనలో మిగిలిన నిందితులను కూడా వెంటనే అరెస్టు చేసి, కేసును వేగంగా దర్యాప్తు చేయాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య ప్రభుత్వాన్ని కోరారు. శంషాబాద్‌లోని లిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సర్పంచ్ బందయ్యను ఈ నెల 25న ఎలుకగూడెం గ్రామంలో ఈదమ్మ జాతర సందర్భంగా సర్పంచ్‌పై కొందరు వ్యక్తులు కత్తులు, కర్రలతో దాడి చేశారని అన్నారు. తీవ్రంగా గాయపడిన ఆయనను వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారని తెలిపారు.ఈ ఘటనకు సంబంధించి పోలీసులు ఇప్పటికే ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. అయితే, మిగిలిన నిందితులను కూడా త్వరితగతిన గుర్తించి అరెస్టు చేయాలని సారయ్య డిమాండ్ చేశారు. కేసులో అన్ని కోణాల్లో సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే, గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రత్యేక పోలీసు పికెట్ ఏర్పాటు చేయాలని, స్థానిక ప్రజల్లో భద్రతాభావం కల్పించేలా పోలీస్ యంత్రాంగం నిష్పక్షపాతంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని రజక వృత్తిదారుల సంఘం ప్రభుత్వాన్ని కోరింది.

# అన్నారం షరీఫ్ లోవాటర్ ట్యాంక్ లో వాటర్ అమ్ముకుంటున్న కొంత మంది వ్యక్తులు

పర్వతగిరి నిజం న్యూస్ మండలంలోని ప్రముఖ యాత్ర స్థలమైన అన్నారం షరీఫ్ లో మసీదు ముందు ఉన్నటువంటి బావిలో వాటర్ ఉన్న కూడా ఈ బావి పక్కన ఉన్న వాటర్ ట్యాంక్ లోకి గత 15 రోజుల నుండి వాటర్ పెట్టట్లేదు అన్నారం గ్రామస్తులు దర్గాకు వచ్చేటటువంటి భక్తులు స్నానాలు చేసి దర్గాకు వెళ్లాలన్న వెళ్లలేని పరిస్థితి ఎండలు దంచి కొడుతున్నాయి కనీసం త్రాగడానికి కూడా నీళ్లు లేని పరిస్థితి ఆ ఎదురుగా ఉన్నటువంటి బాత్రూం లెట్రిన్స్ లోకి కూడా వాటర్ లేని పరిస్థితి వాష్ రూమ్ వెళ్లాలంటే అందులో వాటర్ లేక భక్తులు చాలా ఇబ్బంది పడుతున్నారు కానీ కొంతమందికి తెలియని విషయం ఏంటి అంటే ఈ బావి ద్వారా వాటర్ ట్యాంక్ లోకి రాత్రికి రాత్రే ఈ ట్యాంక్ లోకి వాటర్ పెట్టించి వారి సొంత ప్రయోజనాల కోసం వారి స్వార్థం కోసం ఆ ట్యాంక్ నుండి వాటర్ వారి ఇళ్లలోకి లాకొని అమ్ముకుంటున్నారు పొద్దునే లేచి ట్యాంక్ దగ్గరికి వెళ్ళితే అందులో వాటర్ ఉండట్లేదు అన్నారం గ్రామస్తులు దర్గాకు వచ్చేటటువంటి భక్తులు ఇబ్బంది పడుతున్నారు ఇంత జరుగుతున్న కూడా దర్గా సూపరిండెంట్ , ఇనిస్పెక్టర్ పట్టించుకోరు అన్నారం గ్రామానికి సంబందించిన అధికార పార్టీ నాయకులు గ్రామ సర్పంచ్ ఈ సమస్యను పరిశీలించి విచారణ జరిపి ఈ వాటర్ ట్యాంక్ లో వాటర్ అక్రమంగా తీసుకోని



అమ్ముకునే వారిపైన చెర్యలు తీసుకోండి అన్నారం గ్రామస్తులు దర్గాకు వచ్చినటువంటి భక్తులు కోరుకునేది ఒక్కటే 24 గంటలు ఈ ట్యాంక్ లో లెట్రిన్ బాత్రూం లల్లో వాటర్ ఉండాలి అవి ప్రతి రోజు శుభ్రంగా ఉంచాలి రాత్రిళ్లు లెట్రిన్ బాత్రూం వెళ్లకుండా ఆ గేట్లు మూసి తాళాలు వేస్తున్నారు లైట్లు బందు చేస్తున్నారు భక్తులకు ఇబ్బంది కలిగే పనులు చేయకండి 24 గంటలు వాటర్ ట్యాంక్ లో వాటర్ ,లెట్రిన్ బాత్రూం కు తాళాలు వేయకూడదు అన్నారం గ్రామస్తులకు దర్గాకు వచ్చేటటువంటి భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా అధికార పార్టీ నాయకులు దర్గాకు సంబందించిన సూపరిండెంట్ ఇనిస్పెక్టర్ దర్గా స్టాఫ్ చూసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు

# రైతులు పండించిన మక్కలను ప్రభుత్వం కొనాలని బి ఆర్ ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో రాస్తా రోకో

జడ్చర్ల ఏప్రిల్ 28, (నిజం చెపుతాం)రైతు మార్కెట్ లో 20 రోజుల కాపలా కార?సుతిలి రైతు కొనుగోలు చేయాలా?మక్కలు నింపడానికి రెండు బస్తాల మక్కలు దానం చేయాలా?ఒక్క బస్తాకు హమాలి 27-50 రూపాయలు చెల్లించాల?లి

మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ డాక్టర్ కొడుగల్ యాదయ్య మాట్లాడుచులి మక్క రైతుల తిప్పలు తప్పడం లేదు పండించడానికే కాదు అమ్ముకునేందుకు అవస్థలు పడుతున్నారు కొనుగోలు కేంద్రాలలో వారాలు తరబడి నిరీక్షిస్తున్నారు రైతులు ఆరుగాలం రాత్రి పగలు కష్టం చేసి సరిపడా యూరియా లేక. పండించిన మక్కలు అమ్ముకుందామని జడ్చర్ల పత్తి మార్కెట్ దగ్గరకు తీసుకరావడం జరిగింది.రైతులు సంచులు లేక.కూపండ్లకోసం సుత్తిల్ల కసంఇబ్బందులకుగురవుతున్నారు.కొనుగోలు చేసిన మక్కలను రవాణా చేయకపోవడం వల్ల గత నెల రోజుల నుండి రైతులు భార్య పిల్లలను వదలి రాత్రి వేళల్లో తిండి నీళ్లు లేక మార్కెట్ లో కాపలా కారుగా( వాచ్ మెన్) మాదిరిగా కాపలా కాయడం జరుగుతుంది.దీనిని నిరాసిస్తూ ఈ రోజు కాటన్ మార్కెట్ కల్వకుర్తి రోడ్ పై రైతులకు న్యాయం చేయాలి .మక్కలను వెటనేకొనుగోలుచేయాలి.గన్నిబ్యాగులను సకాలంలో అందజేయాలి. కొనుగులు చేసిన మక్కలను వెంటనే రవాణా చెయాలని రెండు గంటల పాటు బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులు రాస్తారోకు చేయడం జరిగింది.పాల్గొన్నవారు. సర్పంచుల సంఘం మాజీ కార్యదర్శి ప్రణిల్ చందర్.మాజీ మూధ డైరక్టర్ ఇంతియాజ్ ఖాన్.పార్టీ సీనియర్ నాయకుడు నాగిరెడ్డి. .శ్రీధర్ రెడ్డి.కరాటే శ్రీను. బీజేపీ పార్టీ నాయకుడు. రమేష్ జి. వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు



# వీధులు విశాలంగా ఉంచుకోవాలి..

**నగర మేయర్**



రామగుండం ఏప్రిల్ 28, (నిజం న్యూస్)వీధులు విశాలంగా ఉంచుకోవాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి ప్రజలను కోరారు.వార్డు సందర్శన లో భాగంగా మంగళ వారం 47 వ డివిజన్ మార్కండేయ కాలనీ లో స్థానిక కార్పొరేటర్ దాసరి సాంబమూర్తి,నగర పాలక సంస్థ అధికారులతో కలిసి ఆయన పర్యటించారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ,రోడ్డు ఆక్రమించి ఇంటి ముందు గద్దెలు,మెట్లు నిర్మించడం,చెట్ల కొమ్మలతో,పిచ్చి చెట్లతో దారి మూసుకుపోయేలా చేయడం వలన ప్రమాదాలు జరుతున్నాయని అన్నారు.ఎం.ఎల్.ఎ రాజ్ ఠాకూర్ సూచనల మేరకు, వార్డు సందర్శన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు.వార్డు సందర్శనలో భాగంగా..నగర పాలక సంస్థ పై ఆర్థిక భారం పడకుండా డ్రైనేజ్ పూడిక తీత,పిచ్చి చెట్ల తొలగింపు వంటి స్పెషల్ డ్రైవ్ సానిటేషన్ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నదని అన్నారు.అభివృద్ధి కార్యక్రమాలకు నిధుల కొరత రాకుండా ఎం ఎల్ ఎ కోట్లాది రూపాయలు మంజూరు చేయిస్తున్నారని అన్నారు.సుమారు రూ.800 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు కొనసాగుతున్న తరుణంలో మిగిలిపోయిన ప్రాంతాల్లో కూడా రోడ్లు,యు జి డి వేయడంతో పాటు, స్థానికుల కోరిక మేరకు హనుమాన్ గుడి వీధిలో కల్వర్ట్ కూడా నిర్మించడానికి ఏర్పాట్లు చేస్తామని అన్నారు.స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దడానికి జరుగుతున్న ప్రయత్నానికి తమ వంతుగా బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయకుండా ప్రజలు సహకరించాలని కోరారు.కాగా మేయర్ ఆదేశాల ప్రకారం జి సి బి యంత్రాలతో మార్కండేయ కాలనీ మేజర్ నాలాలో పూడిక తొలగించే పనులు చేపట్టారు.నాలా ప్రక్కన ఖాళీ స్థలాల్లో పెరిగిన పిచ్చి చెట్లు తొలగించి శుభ్రం చేయించారు.ఇండ్ల ముందు స్థలం ఆక్రమించి నిర్మించిన గద్దెలు తొలగించారు.రోడ్డు మీదకు వేలాడుతున్న చెట్ల కొమ్మలను నరికివేశారు.గోడల ప్రక్కన పెరిగిన పిచ్చి చెట్లను,పొదలను తొలగించి వీధులు విశాలంగా ఉండేలా చర్యలు తీసుకున్నారు.ఈ సంధర్భంగా స్థానికులు నోటు పుస్తకాలు అందించి మేయర్ కు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో.. కార్పొరేటర్ వడ్లూరి రవి,నగర పాలక సంస్థ ఇ ఇ.పి వి.రామన్,టి పి ఎస్ నవీన్,డి ఇ ఇ అఫ్తాబ్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్,జవాన్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# మే 6న మెగా జాబ్ డ్రైవ్ నిర్వహణ..

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**57 సంస్థలతో..1799 ఉద్యోగ అవకాశాలు లభ్యం**



రామగుండం ఏప్రిల్ 28,( నిజం న్యూస్)పెద్దపల్లి జిల్లా,యువతకు ఉపాధి అవకాశాలను మరింత విస్తరించేందుకు జిల్లా పరిపాలన యంత్రాంగం,టాస్క్ మరియుడీట్ సంయుక్తంగా మే 6న మెగా జాబ్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ జాబ్ డ్రైవ్‌లో మొత్తం 57 సంస్థలు పాల్గొంటుండగా,సుమారు 1799 ఉద్యోగ అవకాశాలు లభ్యమవుతున్నాయని తెలిపారు.టెలికాం ఉ కమ్యూనికేషన్,కస్టమర్ సపోర్ట్ ఉ బిపిఓ,సేల్స్ ఉ మార్కెటింగ్,డిజిటల్ సర్వీసెస్,ఫీల్డ్ ఆపరేషన్స్ వంటి విభిన్న రంగాల్లో ఈ అవకాశాలు లభించనున్నాయని పేర్కొన్నారు.జిల్లాలోని యువతను పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా సిద్ధం చేయడం,వారికి నేరుగా ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రధాన లక్ష్యమని కలెక్టర్ తెలిపారు.టాస్క్ మరియుడీట్ ద్వారా.. ఇప్పటికే శిక్షణ పొందిన పలువురు యువత ఈ తరహా జాబ్ డ్రైవ్‌ల ద్వారా ఉద్యోగాలు సాధించి మంచి స్థాయికి చేరుకున్న విషయం సంతోషకరమని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో ఎస్ ఎస్ సి,ఇంటర్,ఐటిఐ, డిప్లొమా,డిగ్రీ,ఫార్మసీ, ఇంజనీరింగ్ ఎంబీఏ, తదితర అర్హత కలిగిన ప్రతి యువకుడు, యువతి ఈ మెగా జాబ్ డ్రైవ్‌ను ఒక మంచి అవకాశంగా తీసుకుని తప్పనిసరిగా పాల్గొనాలని సూచించారు. అభ్యర్థులు తమ రెజ్యూమ్‌లతో హాజరుకావడంతో పాటు,డీట్ పోర్టల్‌లో నమోదు చేసుకుని అప్లై చేయాలని సూచించారు.జిల్లా యువత ఉపాధి పొందడం ద్వారా.. వారి కుటుంబాల ఆర్థిక స్థితి మెరుగుపడటమే కాకుండా,జిల్లా సమగ్ర అభివృద్ధికి కూడా దోహదపడుతుందని తెలిపారు.ఈ దిశగా జిల్లా పరిపాలన యంత్రాంగం పూర్తి మద్దతు అందిస్తుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

# ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా గోదావరిఖని 1 టౌన్ ఆధ్వర్యంలో..చైల్డ్ సేఫ్టీ కార్యక్రమం నిర్వహణ




రామగుండం ఏప్రిల్ 28, (నిజం న్యూస్)రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు,గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి ఆధ్వర్యంలో ఎస్.ఐ.అనూష ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగమైన 99 రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలుర విద్యార్థుల కోసం 'చైల్డ్ సేఫ్టీ- డ్రగ్స్‌కు నో చెప్పండి' అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ప్రమాదాలు,ఆరోగ్యంపై వాటి దుష్ప్రభావాలు మరియు భవిష్యత్ జీవనశైలిపై వాటి ప్రభావం గురించి ఎస్.ఐ.అనూష వివరంగా తెలియజేశారు.ప్రత్యేకంగా యువతలో పెరుగుతున్న డ్రగ్స్ వినియోగాన్ని అరికట్టేందుకు ప్రతి విద్యార్థి బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. మాదకద్రవ్యాలు శారీరక,మానసిక ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీసే ప్రమాదకరమైనవని,విద్యా జీవితం మరియు భవిష్యత్ లక్ష్యాలను నాశనం చేసే అవకాశం ఉందని హెచ్చరించారు.విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి,మంచి స్నేహితులను ఎంచుకోవడం, సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా.. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరచుకోవాలని సూచించారు. అనుమానాస్పద కార్యకలాపాలు గమనించినప్పుడు వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.ఈ సందర్భంగా మహిళల భద్రత,బాలల రక్షణ,లింగ సమానత్వం, పితృస్వామ్యం,జెండర్ బైయాస్,సైబర్ నేరాల నివారణ,బాల్య వివాహాల నిర్మూలన మరియు భరోసా సెంటర్ అందిస్తున్న సేవలపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించారు.

# తబితా ఆశ్రమంలో 'చైల్డ్ సేఫ్టీ -డ్రగ్స్‌కు నో చెప్పండి' అవగాహన కార్యక్రమం








**క్రీడా సామగ్రి, స్టేషనరీ వస్తువులను పంపిణీ చేసిన పోలీస్ కమిషనర్**

రామగుండం ఏప్రిల్ 28, (నిజం న్యూస్)ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా.. రామగుండంలోని తబితా ఆశ్రమంలో "చైల్డ్ సేఫ్టీ-డ్రగ్స్‌కు నో చెప్పండి" అనే అంశంపై రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్.ఐ.సంధ్యరాణి ఆధ్వర్యంలో..అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థులకు పిల్లల భద్రతకు సంబంధించిన ముఖ్యమైన అంశాలను వివరించారు.అలాగే మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, మానసిక ప్రభావాలు మరియు భవిష్యత్ జీవనశైలిపై వాటి దుష్ప్రభావాల గురించి అవగాహన కల్పించారు.యువత డ్రగ్స్ వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండి,క్రమశిక్షణతో శ్రద్ధగా చదువుకోవాలని,మంచి అలవాట్లు అలవరచుకుని ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని పాటించాలని సూచించారు.అదేవిధంగా విద్యార్థుల శారీరక,మానసిక అభివృద్ధిని ప్రోత్సహించే ఉద్దేశంతో ఆశ్రమంలోని పిల్లలకు క్రీడా సామగ్రి మరియు స్టేషనరీ వస్తువులను పంపిణీ చేశారు.విద్యార్థులు విద్యతో పాటు క్రీడలలో కూడా రాణించి,మంచి భవిష్యత్తు కోసం కృషి చేయాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో..పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి,రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, రామగుండం ఎస్.ఐ. సంధ్య రాణి,ఎన్‌టీపీసీ ఎస్.ఐ.ఉదయ్ కిరణ్,పోలీస్ సిబ్బంది,ఆశ్రమం నిర్వాహకులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రామగుండం కమిషనరేట్ ఈ హెచ్ టి యు ఆధ్వర్యంలో.. విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు



**ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా లింగ సమానత్వం, బాల్యవివాహాల నిర్మూలన,సైబర్ భద్రతపై విద్యార్థుల్లో చైతన్యం**

రామగుండం ఏప్రిల్ 28,( నిజం న్యూస్)రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి,మంచిర్యాల జోన్‌లలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా రామగుండం కమిషనరేట్ ఏ హెచ్ టి యు (ఆంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్) ఎస్.ఐ. శైలజ ఆధ్వర్యంలో.. నేడు నాలుగు విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయిఈ కార్యక్రమాలు.. సెంట్ క్లేర్స్ హై స్కూల్ (ఎన్‌టీపీసీ), శ్రీ చైతన్య డిగ్రీ కాలేజ్ (గోదావరిఖని), కస్తూర్బా గాంధీ బాలికల ఉన్నత పాఠశాల(సీసీసీ, నస్పూర్),మరియు ఏకలవ్య ఆశ్రమం-సేవా భారతీ(మంచిర్యాల)లో నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా ఎస్.ఐ. శైలజ విద్యార్థులకు లింగ సమానత్వం,బాల్య వివాహాల నిర్మూలన, పిల్లల భద్రత, పితృస్వామ్య భావజాలం మహిళలపై ద్వేషం(లింగ వివక్ష),జెండర్ బైయాస్, హింస,సైబర్ నేరాలు మరియు సైబర్ బులీయింగ్ వంటి ముఖ్య అంశాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు.అదేవిధంగా షీ టీమ్స్ కార్యకలాపాలు,మహిళలు మరియు పిల్లలు ఎదుర్కొనే సమస్యలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు,అలాగే అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించాల్సిన హెల్ప్‌లైన్ నంబర్లు- డయల్ 100,112, సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930,చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 గురించి వివరించారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి, సమాజంలో బాధ్యతగల పౌరులుగా ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమాల ద్వారా.. యువతలో భద్రతపై అవగాహన పెంపొందించడం ప్రధాన లక్ష్యమని తెలిపారు.



# గంజాయి నిందితుల అరెస్ట్....

**- 1.085 గంజాయిని స్వాధీనం చేసుకున్న పోలీసులు**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మణుగూరు ఏప్రిల్ 28 (నిజం చెపుతాం); భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని న్యూ పద్మ గూడెం గ్రామంలో ఓ ఇంటిలో గంజాయిని అమ్ముతున్నారనే సమాచారం మేరకు మణుగూరు డిఎస్పి వంగా రవీందర్ రెడ్డి ఆదేశాల మేరకు సిఐ నాగబాబు నేతృత్వంలో పోలీసులు ఆ ఇంటిలో తనిఖీలు చేపట్టారు. 1.085 గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకొని ఇంటి యజమానిను విచారించగా గుట్టు మల్లారానికి చెందిన సాయి ఏ గుట్ట సాయి వద్ద గంజాయి కొనుగోలు చేసి అమ్ముతు న్నానని నేను సత్తుపల్లి కి చెందిన జుజునూరి సింహాద్రిఏ సందీప్ కి గంజాయి అమ్ముతానని తెలపగా మి డియం గోవిందు, సాయి ఏగుట్ట సాయి, జుజునూరి సింహాద్రిఏ సందీప్ ల పై కేసు నమోదు చేసి మిడియం గోవిందును జ్యుడీషియల్ రిమాండ్ కి తరలించినట్టు సిఐ నాగబాబు మీడియాకు తెలిపారు.

# పెట్రోల్ బంక్ లు తనిఖీ...

**తహసిల్దార్ ఎం శ్రీనివాస్...**



చర్ల ఏప్రిల్ 28 (నిజం న్యూస్)చర్ల మండల పరిధిలోని పెట్రోల్ బంకులను మంగళవారం తహసిల్దార్ ఎం శ్రీనివాస్ తనిఖీలు చేశారు . పెట్రోల్, డీజిల్, నిల్వలను స్వయంగా తనిఖీ చేసి వివరాలను తెలుసుకున్నారు ఈ సందర్భంగా బంక్ యాజమాన్యంతో వారు మాట్లాడారు. రైతులకు వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా. పెట్రోల్ డీజిల్ సరఫరా చేయాలని సూచించారు. డీజిల్, పెట్రోల్ సరఫరా సరైన సమయంలో అందుబాటులో ఉండక పోవడానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి పరిస్థితుల్లో పెట్రోల్, డీజిల్ డ్రమ్ముల్లో, అధిక మొత్తంలో ఎవరికి పొయ్యవద్దని సూచించారు. కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్ లో అమ్మేవారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎట్టి పరిస్థితుల్లోనూ అలాంటి వారికి సహకరించ వద్దని సూచించారు. అన్నీ బంకుల్లో ఇంధన కొరత లేకుండా రైతులకు వ్యవసాయ అవసరాలకు సరిపడా డీజిల్ సరఫరా చెయ్యాలని సూచించారు. పెట్రోల్ డీజిల్ పై సోషల్ మీడియా లో వచ్చే పుకార్లు ను నమ్మవద్దని తెలిపారు. పెట్రోల్, డీజిల్ నిల్వల రావడం ఎందుకు జాప్యం జరుగుతుంది అని అడిగి తెలుసుకున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పెట్రోల్, డీజిల్ బల్క్ అమ్మకాలు జరిపిన ఎడల చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు

# నీట్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ అంకిత్.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28 (నిజం చెపుతాం); భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్వహించనున్న నీట్ (యూజీ)-2026 ప్రవేశ పరీక్షను ఎలాంటి లోపాలకు తావులేకుండా సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు కచ్చితంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశాన్ని జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్‌తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మే 3వ తేదీ (ఆదివారం) మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు నిర్వహించనున్న నీట్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో మొత్తం 1078 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానుండగా, ఇందుకోసం మూడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సింగరేణి ఉమెన్స్ కళాశాల, శ్రీ రామచంద్ర డిగ్రీ కళాశాల, నవభారత్ ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి ఎదురుగా గల తెలంగాణ సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు . అభ్యర్థులను ఉదయం 11.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు మాత్రమే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారని తెలిపారు. బయోమెట్రిక్ హాజరు, రిజిస్ట్రేషన్, భద్రతా తనిఖీల దృష్ట్యా అభ్యర్థులు ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. అభ్యర్థులు అడ్మిట్ కార్డు పైన తప్పనిసరిగా ఒక పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో అతికించుకోవాలని, అదనంగా మరో ఫోటోతో పాటు తాజా ఫోటో ఉన్న గుర్తింపు కార్డు వెంట తెచ్చుకోవాలని తెలిపారు.పరీక్షా కేంద్రాల్లో మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, పర్సులు, వాచీలు, బెల్టు, చైన్లు, ఇయర్ రింగ్స్, బ్యాంగిల్స్, రింగులు వంటి వస్తువులు అనుమతించబడవని స్పష్టం చేశారు. అభ్యర్థులు నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని కోరారు.పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163(బి) అమలు చేయాలని, కేంద్రాల పరిసర ప్రాంతాల్లో జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని అధికారులను ఆదేశించారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలని, ప్రశ్నాపత్రాల రవాణా మరియు పరీక్ష అనంతరం జవాబు పత్రాల భద్రత కోసం పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ సెంటర్లు ఏర్పాటు చేసి, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అవసరమైన మందులు సిద్ధంగా ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు.పరీక్షా రోజున విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర సరఫరా కల్పించేందుకు విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని, తాగునీరు, మరుగుదొడ్లు, పారిశుధ్య నిర్వహణ వంటి సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. ఈ పరీక్ష విద్యార్థుల భవిష్యత్తుకు కీలకమైనదని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పరీక్షను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ కోరారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ, పాల్వంచ సీఐ సతీష్, జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణ, కలెక్టరేట్ సూపరింటెంట్ వెంకటేశ్వర్లు, నీట్ పరీక్ష ఇంచార్జ్ ప్రసాద్, పరీక్షా కేంద్రాల సూపరింటెంట్లు, తాసిల్దారులు, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుజాత, విద్యుత్ శాఖ అధికారులు,సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్, డీజిల్ బ్లాక్ మార్కెటింగ్ నకు పాల్పడితే కఠిన చర్యలు

**- కృత్రిమ కొరతను సృష్టించే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు**

**- పెట్రోల్, డీజిల్ నిల్వలపై జిల్లా ప్రజలు ఆందోళన చెందవద్దు**

**- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 28 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెట్రోల్,డీజిల్ బ్లాక్ మార్కెటింగ్ నకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు హెచ్చరించారు.కొంతమంది అధిక ధరలకు విక్రయించాలనే దురుద్దేశ్యంతో కృత్రిమ కొరతను సృష్టించాలని ప్రయత్నిస్తున్నారని,వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.జిల్లా ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,సంయమనం పాటించాలని కోరారు. ఎక్కడైనా పెట్రోల్ బంకుల్లో గానీ,ఇతర ప్రదేశాల్లో గానీ ఇంధనం వున్నప్పటికి లేదని నిరాకరించినా,అధిక ధరలకు విక్రయించినా,వెంటనే స్థానిక పౌరసరఫరాల అధికారులకు లేదా పోలీసులకు ఫిర్యాదు చేస్తే అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. పెట్రోల్,డీజిల్ లేదనే వదంతులు నమ్మి ఇండ్లలో పెట్రోల్,డీజిల్ నిల్వలు చేసుకోవద్దని,అవసరమైన మేరకే మాత్రమే కొనుగోలు చేయాలని కోరారు.ఇంధన సరఫరాలో అంతరాయం కలగకుండా సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు ఎస్పీ వెల్లడించారు.

# మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

**- మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మి కుమారి,**

**- పట్టణ కార్యవర్గ సభ్యులు చింతల దశరథం**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ, మణుగూరు ఏప్రిల్ 28 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మండల, పట్టణ కార్యవర్గ సమావేశంలో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మి కుమారి పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి కామ్రేడ్ చింతల దశరథం అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే 141వ మేడే వేడుకలను మండల, పట్టణ ప్రాంతాల్లో వాడవాడలా, బస్తీల్లో విస్తృతంగా నిర్వహించాలని అన్నారు. కార్మికుల హక్కుల కోసం పోరాడి సాధించుకున్న విజయాలకు ప్రతీకగా ఎర్రజెండా నిలిచిందని, కార్మికుల త్యాగాలతో ఆవిర్భవించిన ఈ జెండాకు 141 సంవత్సరాలు పూర్తవుతున్న నేపథ్యంలో ఈసారి మేడేను మరింత ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. లక్ష్మీనారాయణ, సిపిఐ మణుగూరు మండల కార్యదర్శి జక్కుల రాజబాబు, పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, జిల్లా సమితి సభ్యులు ఎదారి రమేష్, సీనియర్ నాయకులు ఎస్కె సర్వర్, ఏఐటీయూసీ మండల కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు, అదెర్ల రాములు, కన్నెబోయిన ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకొని ఫోస్ట్ మాష్టర్... మృతి



చర్ల ఏప్రిల్ 28 (నిజం న్యూస్ ) మండల పరిధిలోని సత్యనారాయణపురం బ్రాంచ్ పెద్దిపల్లి పంచాయతీ పోస్ట్ మాస్టారు గోసు ఉదయ్ కిరణ్ (21) మంగళవారం సత్యనారాయణపురంలో అద్దెకు ఉంటున్న ఇంట్లో ఉరి వేసుకుని మృతి చెందిన సంఘటన మంగళవారంజరిగింది. గోసు ఉదయ్ కిరణ్ ఆంధ్ర గంగదేవి పాడు గ్రామం, గంగలగూడెం మండలం, ఎన్టీఆర్ జిల్లా కు చెందినవాడు. గత రెండు సంవత్సరాలుగా పెద్దపెల్లి పోస్టుమాస్టర్ గా విధులు నిర్వహిస్తున్నారు. గ్రామస్తులు చర్ల పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వడంతో ఎస్సై నర్సిరెడ్డి సంఘటన స్థలానికి చేరుకొనన్నారు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని చర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అప్పగించారు.

# ఘనంగా అయ్యప్ప జన్మ నక్షత్ర వేడుకలు





**- హరిహరసుతునికి పంచామృత అభిషేకాలు**

**- అయ్యప్ప భక్త బృందం ఆధ్వర్యంలో విశేషపూజా కార్యక్రమాలు**

**- హాజరైన ఐక్య అయ్యప్ప గురుపీఠాల గురుస్వాములు**

**- మహా అన్నదాన వితరణ, భక్తులకు మజ్జిగ పంపిణీ**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ, మణుగూరు, ఏప్రిల్ 28 (నిజం చెపుతాం); భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని శ్రీ హరిహర సుతుడు అయ్యప్ప స్వామి వారి జన్మదిన నక్షత్రం ఉత్తరా నక్షత్రం సందర్భంగా అయ్యప్ప భక్త బృందం, ఐక్య అయ్యప్ప గురు పీఠా ల గురు స్వాముల ఆధ్వర్యంలో స్థానిక అశోక్ నగర్ లో స్వామి జన్మ దిన నక్షత్ర పూజలను మంగళవారం సతీష్ గురు స్వామీ ఆధ్వర్యంలో గురు స్వాములు అత్యంత వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహానికి పంచామృతాలతో వేడుకగా అభిషేకం చేశారు. వేడుకల్లో భాగంగా స్వామి వారి ని ప్రత్యేకంగా అలంకరించారు. ఉదయం హోమం, అష్టద్రవ్య ఫల అభిషేకం, అలం కరణ, పుష్పార్చన,పూజ కైంకర్యాలు నిర్వహించగా అయ్యప్ప భక్తులు అభిషేక కార్యక్రమంలో పాల్గొని అయ్యప్ప స్వామి నామ స్మరణతో కనులవిందుగా అభిషేక కార్యక్రమం కొనసాగింది.స్వామియే శరణం అయ్యప్ప.. శరణం శరణం అయ్య ప్ప.. స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో ప్రాంగణమంతా మార్మోగింది. ఈ మహోత్సవా నికి పెద్దఎత్తున వివిధ అయ్యప్ప పీఠాల కు చెందిన గురు స్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మరణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు. భక్తుల అయ్యప్ప నామస్మరణతో ప్రాంగ ణమంత ఆధ్యాత్మిక శోభను సంతరిం చుకుంది. పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేయడంతో పాటు, ఎండల దృష్ట్యా భక్తుల సౌకర్యార్థం మజ్జిగ ప్యాకె ట్లను పంపిణీ చేశారు. ఈ పూజా వేడుకలలో సమితి సింగారం సర్పంచ్ ఉప సర్పంచ్ కలిబోయిన మాధ వరావు, గాండ్ల సురేష్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు అనంతరం మధ్యాహ్నం (మహా భిక్ష) అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా సతీష్ గురు స్వామి మాట్లాడుతూ, స్వామి వారి పుట్టినరోజు సందర్భంగా ప్రతినెల అయ్యప్ప జన్మదిన నక్షత్రం రోజున ప్రతి గురు పీఠం ఆధ్వ ర్యంలో వేడుకలు నిర్వహిస్తున్నామని, ఈనెల అశోక్ నగర్ లో ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తు న్నామని తెలిపారు. కార్యక్రమంలో అయ్యప్ప భక్త బృందం సభ్యులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఓ ఆర్ యస్ పాకిట్, వడ దెబ్బ పై అవగాహన




మధిర ఏప్రిల్ 28: నిజం చెపుతాం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ తరుపున మధిర మండలపీహెచ్ సీ దెందుకు రు వైద్య అదికారి డాక్టర్ పృథ్వి రాజ్ నాయక్ ఆధ్వర్యంలో లో మంగళవారం ఉదయం రాయపట్నం గ్రామ సర్పంచ్ కంచం గోపీ అధ్యకతన ఎస్సీ కాలనీ అంగన్వాడీ కేంద్రం ప్రాంగణం లో వడ దెబ్బ మరియు ఓ ఆర్ యస్ ద్రావణం పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమం లో హెల్త్ సూపర్ వైజర్ కొండయ్య ఓ ఆర్ యస్ పాకిట్ ప్రాముఖ్యత మరియు ఓ ఆర్ యస్ ద్రావణం కలిపి త్రాగే విధానం ప్రాక్టీకల్ గా తయారు చేసి చూపించారుఈ కార్యక్రమం లో వడ దెబ్బ గురించి సంపూర్ణ ము గా అవగాహనఅవగాహన పరచి ఓ ఆర్ యస్ పాకిట్ లు రైతు కూలీలు కూ పంచి పెట్టినారు ఈ కార్యక్రమం లో ఆరోగ్య సిబ్బంది ఎ ఎన్ ఎమ్ లు సత్య వాణి విజయ్ కుమారి ఆశ కార్యకర్తలు అంగన్వాడీ లు పాల్గొన్నారు

# సిరికొండ మండల్ పోలీస్ స్టేషన్‌లో నూతన ఎస్సైకి ఘన సన్మానం



ఇచ్చోడ, ఏప్రిల్ 28 2026 (నిజం చెపుతాం ప్రతినిధి)మంగళవారం సిరికొండ మండల్ పోలీస్ స్టేషన్‌లో కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై వక్రమ్‌ను ఆదివాసీ తుడుం దెబ్బ నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో , తుడుం దెబ్బ అధ్యక్షులు కొమురం యాదవ్ రావ్, పూర్కా చిత్రు, విద్యార్థి సంఘం అధ్యక్షులు పెందోర్ మహేందర్, కుంటగూడ సర్పంచ్ కొమురం యాదవ్ రావ్, కొడాపూర్ సర్పంచ్ లక్ష్మన్ మరియు ఇతర నాయకులు హాజరై తమ అభినందనలు తెలియజేశారు.

# గాదేపాడులో 'జీవీ మాల్' సందడి: మహిళలకు ఆటపాటల పోటీలు, చీరల పంపిణీ




సింగరేణి ఏప్రిల్ 28(నిజం న్యూస్):ఖమ్మం జిల్లా సింగరేణి మండల పరిధిలోని గాదేపాడు గ్రామంలో జీవీ మాల్ (+ం మీఖశ్రీశ్రీ) శతాబ్ద విజయోత్సవ వేడుకలు అత్యంత ఉత్సాహంగా జరిగాయి. గ్రామ సర్పంచ్ మరియు సర్పంచుల సంఘం అధ్యక్షుడు భూక్యా రంజిత్ కుమార్ నేతృత్వంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు గుర్తింపుగా, జీవీ మాల్ యాజమాన్యం ఈ వినూత్న కార్యక్రమాన్ని గ్రామంలో నిర్వహించింది.

**కార్యక్రమ ముఖ్యాంశాలు:**

మహిళలకు ఆటపాటలు: గ్రామ మహిళల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన ఆటపాటలు, వినోదాత్మక పోటీలు అందరినీ అలరించాయి. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని గ్రామంలో పండుగ వాతావరణాన్ని నింపారు.బహుమతుల ప్రధానం: పోటీల్లో గెలుపొందిన విజేతలకు సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్, ఉప సర్పంచ్ నన్నేబోయిన ఉపేందర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ప్రతి మహిళకు కానుక: ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి మహిళకు జీవీ మాల్ తరపున ఉచితంగా చీరలను పంపిణీ చేయడం విశేషం.గౌరవ సత్కారం: గ్రామ అభివృద్ధిలో చురుగ్గా వ్యవహరిస్తున్న సర్పంచ్ రంజిత్ కుమార్‌ను జీవీ మాల్ ప్రతినిధులు గౌరవించి, వారికి ₹1,000 విలువైన ఉచిత షాపింగ్ కూపన్‌ను అందజేశారు."మా గ్రామంలో మహిళల కోసం ఇలాంటి ఉత్సాహభరితమైన కార్యక్రమాలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉంది. అభివృద్ధి పనులను గుర్తించి జీవీ మాల్ యాజమాన్యం ముందుకు రావడం అభినందనీయం."గ్రామస్తుల వినోదం కోసం, మహిళల ఉత్సాహం కోసం నిర్వహించిన ఈ కార్యక్రమం విజయవంతం కావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జీవీ మాల్ ప్రతినిధులు, గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మాట నిలబెట్టుకున్న సర్పంచ్: సొంత ఖర్చుతో బొడ్రాయి,

**ముత్యాలమ్మ విగ్రహాల ప్రతిష్ఠాపన చేసిన సర్పంచ్ కిరణ్ నాయక్**



సింగరేణి, ఏప్రిల్ 28 (నిజం న్యూస్):
ఖమ్మం జిల్లా సింగరేణి మండల పరిధిలోని గంగారం తండా గ్రామ పంచాయతీలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. గ్రామ దేవతలైన బొడ్రాయి మరియు ముత్యాలమ్మ విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది.
సొంత ఖర్చుతో ప్రతిష్ఠాపన: గ్రామస్తులకు ఇచ్చిన మాట ప్రకారం, ఈ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి అయ్యే పూర్తి ఖర్చును గ్రామ సర్పంచ్ సునావత్ కిరణ్ నాయక్ తన సొంత నిధులతో భరించారు.
ఈ కార్యక్రమంతో తండా మొత్తం భక్తి పారవశ్యంలో మునిగిపోయింది. అబాలగోపాలం ఈ వేడుకలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.ఇచ్చిన మాట తప్పకుండా దేవాలయ నిర్మాణానికి, విగ్రహ ప్రతిష్ఠాపనకు సహకరించిన సర్పంచ్ కిరణ్ నాయక్‌ను గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం వల్ల గ్రామంలో సోదర భావం, ఆధ్యాత్మికత పెరుగుతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.
"గ్రామ దేవతల ఆశీస్సులతో గంగారం తండాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాను. భవిష్యత్తులో మరిన్ని సామాజిక, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి మన గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాను."
ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని విజయవంతం చేశారు.


# ఉపాధి హామీ పనులను పర్యవేక్షించిన ఏపీడీ శ్రీదేవి

సింగరేణి, ఏప్రిల్ 28(నిజం న్యూస్):సింగరేణి మండలం అప్పాయిగూడెం గ్రామపంచాయతీలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఏపీడీ శ్రీదేవి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతి, కూలీలకు కల్పిస్తున్న సౌకర్యాలను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు.వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని కూలీలు ఉదయం వేళల్లోనే పనులకు హాజరుకావాలని, ఎండ తీవ్రత నుండి రక్షణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పనులు కొలతల ప్రకారం నాణ్యతతో నిర్వహించాలని తెలిపారు. అలాగే పని ప్రదేశాల్లో తాగునీరు, నీడ, ప్రథమ చికిత్స కిట్ వంటి మౌలిక వసతులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు.
ఈ సందర్భంగా కూలీలు గత వారాల వేతనాలు ఇంకా జమ కాలేదని అడగగా, వారం రోజుల్లోనే కూలీల ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని ఏపీడీ శ్రీదేవి తెలిపారు.
అనంతరం అప్పాయిగూడెం గ్రామంలోని నర్సరీని సందర్శించిన ఆమె, మొక్కల పెంపకాన్ని అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని, అవసరమైన మొక్కలను సమృద్ధిగా పెంచాలని సూచించారు. ఉపాధి హామీ పథకంలో మేట్‌గా పని చేసి ప్రస్తుతం సర్పంచ్‌గా కొనసాగుతున్న దండు ప్రవీణ్‌ను ఆమె అభినందించారు.
ఈ కార్యక్రమంలో సర్పంచ్ దండు ప్రవీణ్, ఏపీఓ బి. కోటేశ్వరరావు, కార్యదర్శి బి. కృష్ణవేణి, ఈసీ సుధీర్, బీఎఫ్‌టీఎస్ జి. వసంత్, మేట్ అజ్మీరా సురేష్ తదితరులు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.



# కోర్టు వివాదంలో ఉన్న భూమిని అమ్మేశారంటూ లక్ష్మణ్ ఆవేదన

**"అసలు పట్టాదారికి తెలియకుండా కొనుగోలు ఎలా?" అంటూ ప్రశ్న**



By RPAD

THE COURT OF THE AGENT TO GOVERNMENT AT KHAMMAM
I.A.No.60/2025 OS No.50 of 2025

NOTICE

Dated. 19.01.2026

Between:

Sri.Lakavath Laxman S/o Tulisya R/o Usirikaylapalli village of Singareni Mandal ....... Plaintiff

And

Sri.Tejavath Chandar S/o Late Ramji R/o Usirikayalapalli Mandal. .......Defendant

To

| | | |
|---|---|---|
| Defendant | Tejavath Chandar S/o Late Ramji R/o Usirikayalapalli village of Singareni Mandal. | Through Tahsildar, Singareni |

Take notice that the above case is stands posted on 06.03.2026 at 03.30 P.M. you are hereby informed / directed to be present on the said date of hearing to represent the case, along with documentary evidences in support of the claim/defense failing which the case will be decided on the material available on record.

Superintendent,
Collector's Office Khammam

సింగరేణి ఏప్రిల్ 28(నిజం న్యూస్):సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామపంచాయతీలో వారసత్వంగా వచ్చిన భూమి విషయంలో వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో, కోర్టు తీర్పు వచ్చే వరకు యథాతథ స్థితి కొనసాగించాలని బాధితుడు లకావత్ లక్ష్మణ్ ఆవేదన వ్యక్తం చేశారు. లకావత్ తులిసియా కుటుంబానికి చెందిన ఈ భూమిని నలుగురు కుమారులు, ఒక కుమార్తెకు భాగాలుగా పంపకం చేసిన విషయం తెలిసిందే. పెద్ద కుమారుడు లకావత్ రత్న, రెండో కుమారుడు లకావత్ శంకర్, మూడో కుమారుడు లకావత్ లక్ష్మణ్, నాలుగో కుమారుడు లకావత్ కిషన్‌లకు తలా 19 గుంటలు, కుమార్తె రాంబాయికి 4 గుంటల భూమి కేటాయించారు.
ఈ వారసత్వ భూమిపై హక్కుల విషయంలో స్పష్టత కోసం ప్రస్తుతం కోర్టులో కేసు కొనసాగుతోంది. ఇటీవలి రోజుల్లో భూమి వద్ద హద్దురాళ్లు ఏర్పాటు చేసే ప్రయత్నం జరిగినట్టు సమాచారం రావడంతో విషయం ప్రాధాన్యం సంతరించుకుంది.
ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ, "కోర్టులో కేసు నడుస్తున్న సమయంలో ఎవరి వాటా వారికి తేలే వరకు భూమిపై ఎలాంటి మార్పులు చేయకూడదు. హద్దురాళ్లు పెట్టడం, కొలతలు వేయడం వంటి చర్యలు తీర్పు వచ్చిన తర్వాతే జరగాలి. నా హక్కు ఉన్న భూమి విషయంలో తుది నిర్ణయం వచ్చే వరకు యథాతథంగా ఉంచాలి" అని పేర్కొన్నారు.
ఉద్యోగరీత్యా తాను బెల్లంపల్లిలో ఉంటున్నానని, తాను లేని సమయంలో భూమిపై మార్పులు చేయడం సరైంది కాదని తెలిపారు. కుటుంబ సభ్యుల మధ్య అపార్థాలు పెరగకుండా, చట్టపరమైన నిర్ణయాన్ని గౌరవిస్తూ శాంతియుతంగా సమస్యను పరిష్కరించుకోవాలని కోరారు.
వారసత్వ భూమి విషయంలో కోర్టులో కేసు నడుస్తున్నప్పుడు హక్కులపై తుది తీర్పు వచ్చే వరకు యథాతథ స్థితిని కొనసాగించడం శ్రేయస్కరం. అన్ని హక్కుదారుల సమ్మతి లేకుండా హద్దురాళ్లు ఏర్పాటు చేయడం లేదా మార్పులు చేయడం భవిష్యత్తులో వివాదాలకు దారి తీసే అవకాశం ఉంది. కాబట్టి సంబంధిత కుటుంబ సభ్యులు సహనంతో వ్యవహరించి, కోర్టు తీర్పు వచ్చే వరకు వేచి ఉండడం ద్వారా సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని బాధితుడు లక్ష్మణ్ విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యంపై 'నేతకాని' సమరభేరి:30న జన్నారంలో భారీ నిరసన ర్యాలీ!!



**●నేతకానిలు అధిక సంఖ్యలో పాల్గొనాలి - నేతకాని సంఘం మండల అధ్యక్షుడు రత్నం లక్ష్మణ్ పిలుపు**

జన్నారం,ఏప్రిల్ 28,(నిజం చెపుతాం న్యూస్) రాష్ట్ర ప్రభుత్వం కుల గణన పేరుతో నేతకాని కులస్తుల పట్ల ప్రదర్శిస్తున్న వివక్షా పూరిత వైఖరిపై కుల బాంధవులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ గణాంకాలలో జరిగిన అవకతవకలను నిరసిస్తూ,తమ ఉనికిని చాటుకునేందుకు ఈ నెల 30వ తేదీ (గురువారం) జన్నారం మండల కేంద్రంలో భారీ నిరసన ప్రదర్శనకు పిలుపునిచ్చారు.

అన్యాయాన్ని సహించం-రత్నం లక్ష్మణ్ హెచ్చరిక:-

నేతకాని కుల సంఘం మండల అధ్యక్షులు రత్నం లక్ష్మణ్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన కులాల వారీ జనాభా గణాంకాలు అశాస్త్రీయంగా ఉన్నాయని మండిపడ్డారు.ఏ కులానికి రాని సమస్యలను నేతకాని కులానికి ఆపాదిస్తూ,జనాభా లెక్కల్లో కుట్ర పూరితంగా అన్యాయం చేశారని ఆరోపించారు.ప్రభుత్వ మొద్దునిద్ర వీడకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ప్రభుత్వ వైఫల్యంపై నిలదీత:-

గణాంకాలలో దొర్లిన తప్పులను వెంటనే సరిదిద్దాలని డిమాండ్.

శాంతియుత పోరాటం:-

ఉదయం 9:30 గంటలకు జన్నారం తెలంగాణ తల్లి విగ్రహం నుండి ఎంఆర్ఓ కార్యాలయం వరకు భారీ ర్యాలీ.

వినతి పత్రం సమర్పణ:-

అధికారుల ద్వారా ప్రభుత్వానికి తమ నిరసన గళాన్ని వినిపించేలా సన్నాహాలు.

ఈ సందర్భంగా నేతకాని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సాయిని ప్రసాద్ నేత మాట్లాడుతూ.."మా జనాభాను తక్కువ చేసి చూపడం అంటే మా హక్కులను కాలరాయడమే.ప్రభుత్వం మా సహనాన్ని పరీక్షించవద్దు. ఈ పోరాటం మా అస్తిత్వానికి సంబంధించింది."అని హెచ్చరించారు.

మండలం కదిలి రావాలి!

ఈ అన్యాయానికి వ్యతిరేకంగా జన్నారం మండలంలోని ప్రతి గ్రామం నుండి నేతకాని కుల బాంధవులు పెద్ద ఎత్తున తరలిరావాలని నేతకాని సంఘం పిలుపునిచ్చింది.వేలాది మందితో నిర్వహించే ఈ ర్యాలీ ద్వారా ప్రభుత్వానికి కనువిప్పు కలిగించాలని,మన ఐక్యతను చాటి చెప్పాలని కోరారు.తప్పులను సరిదిద్దే వరకు విశ్రమించే ప్రసక్తే లేదని వారు స్పష్టం చేశారు.

# మండుటెండల్లో 'చల్లని' ఊరట:జన్నారంలో నిరంతరాయంగా మజ్జిగ పంపిణీ!!

**●జన్నారం సంతలో దాహార్తిని తీరుస్తున్న పీసీఆర్ ఫౌండేషన్**

**●4వ వారానికి చేరిన మజ్జిగ పంపిణీ**




జన్నారం,ఏప్రిల్ 28,(నిజం చెపుతాం న్యూస్)మండల కేంద్రంలో ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చేందుకు పిసిఆర్ (పూర్ణచందర్ రావు)ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన మజ్జిగ పంపిణీ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది.గత నాలుగు వారాలుగా ప్రతి మంగళవారం వార సంతకు వచ్చే ప్రజలకు ఫౌండేషన్ ప్రతినిధులు స్వచ్ఛందంగా మజ్జిగను పంపిణీ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముడుగు ప్రవీణ్ మాట్లాడుతూ.. పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా పాదచారులు,వాహనదారులు మరియు సంతకు వచ్చే గ్రామీణ ప్రజలు వడదెబ్బకు గురికాకుండా ఉండేందుకు ఈ చిన్న ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు.సామాజిక బాధ్యతగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని,ప్రజల నుండి మంచి స్పందన లభిస్తోందని ఆయన పేర్కొన్నారు.ఈ సేవా కార్యక్రమంలో మున్వర్ అలీఖాన్,నోముల కుమార్,రాజేష్,హరీష్,మల్లేష్‌తో పాటు పీసీఆర్ ఫౌండేషన్ సభ్యులు మరియు స్వచ్ఛంద సేవకులు ఉత్సాహంగా పాల్గొని మజ్జిగ పంపిణీ చేశారు.

# మృతుల కుటుంబాలను పరామర్శ ఆర్థిక సహాయం

**తాజా మాజీ వైస్ ఎంపీపీ శంకర్ నాయక్..**



మాడ్గుల ఏప్రిల్ 28 (నిజం చెపుతాం) : మండల పరిధిలోని కొర్ర తండా గ్రామ పంచాయతీకి చెందిన కొర్ర జాను,కొర్ర నరసింహ యాచారం సమీపంలో నాగార్జునసాగర్ హైవేపై సోమవారం ఆటో కారు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న తాజా మాజీ వైస్ ఎంపీపీ శంకర్ నాయక్ మృతుల కుటుంబాలను పరామర్శించి ఉప్పల వెంకటేష్ ట్రస్టు ద్వారా సమకూర్చిన 6వేల రూపాయలను ఒక్కొక్కరికి 3వేల చొప్పున అందజేశారు.ఈ కార్యక్రమంలో కొర్రతండ ఉప సర్పంచ్ కోర్ర బాలు నాయక్, బిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు కోర్రలక్పతి నాయక్,లక్ష్మణ్ నాయక్, రమేష్ నాయక్, జవహర్లాల్ నాయక్,రామ్ లాల్ నాయక్, శ్రీను,లోక్య నాయక్, రవి,రాజు,బంకట్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించని పెట్రోల్ బంకులపై చర్యలు తప్పవు

**తాహసిల్దార్ వినయ్ సాగర్...**



మాడ్గుల ఏప్రిల్ 28 (నిజం చెపుతాం): మండలంలోని పెట్రోల్ బంకు నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని తాహసిల్దార్ వినయ్ సాగర్ హెచ్చరించారు. ఈ మేరకు మండల కేంద్రంలో ఉన్న భారత్ పెట్రోల్ బంకును మంగళవారం ఆయన తనిఖీ చేశారు. పెట్రోల్ బంకు నిర్వాహకులు ఎట్టి పరిస్థితులలో నో స్టాక్ బోర్డులు పెట్టకుండా ఇంధనం కొరకు సకాలంలో డీడీ తీసి పెట్రోల్,డీజిల్ వినియోగదారులకు ఎట్టి పరిస్థితిలో ఇబ్బందులు కలగకుండా బంకు నిర్వాహకులు జాగ్రత్త వహించాలని సూచించారు. వినియోగదారులకు బాటిళ్ళలో, పెద్ద బ్యారల్ డ్రమ్ములలో ఎట్టి పరిస్థితులలో వినియోగదారులకు నింపకూడదని బంకు నిర్వాహకులను ఆదేశించారు.అదేవిధంగా పెట్రోల్ బంకులలో ఉన్న రికార్డులను పరిశీలించి వినియోగదారులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు.

# వేముల నర్వ కెనరా బ్యాంక్ అధికారుల పనితీరు ఖాతాదారులకు శాపంగా మారింది




కేశంపేట ఏప్రిల్ 28 (నిజం చెపుతాం)కేశంపేట మండల పరిధిలోనివేముల నర్వ గ్రామంలో కెనరా బ్యాంక్ బ్యాంక్ అధికారుల పనితీరుపై రైతుల ఆగ్రహం,గత 20 రోజుల నుండి బ్యాంక్ అధికారులు కస్టమర్లకు ఇబ్బందులు పెడుతున్నారు, ఏమిటి అని నిలదీయగా బ్యాంకు ఆడిట్ జరుగుతుందని చెప్పుకొచ్చారు తీరా 25 రోజుల తర్వాత కూడా సర్వర్ పనిచేయట్లేదు బంగారం పెట్టుకోవడం కుదరదు రేపు రండి అని బ్యాంక్ అధికారులు నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడం జరిగింది. గ్రామంలో అధిక మొత్తంలో రైతులు ఖాతాలు ఉన్నాయి, రోజుల తరబడి బ్యాంకుల చుట్టూ తిరుగుతూ వారి యొక్క బాధలను ఎవరికి చెప్పుకోవాలో తెలియక సతమతమవుతున్నారు. బ్యాంకులో ఉన్నత అధికారి అయిన బ్యాంకు మేనేజర్ నిర్లక్ష్య సమాధానాలు ఇవ్వడం జరుగుతుంది. ఇకనైనా స్పందించి బ్యాంక్ అధికారుల పనితీరుపై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని కస్టమర్లు కోరుచున్నారు.



# బాల్య వివాహాలు పై కిషోర బాలికలకు అవగాహన



కేశంపేట ఏప్రిల్ 28 (నిజం చెపుతాం)కేశంపేట మండలంలోని వేములనర్వ గ్రామంలో గ్రామ సర్పంచ్ పల్లేమోని సువర్ణ నర్సింలు ఆధ్వర్యంలో బాల్య వివాహం పై అవగాహన కల్పిస్తూ బాల్య వివాహాలను ప్రోత్సహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.నేటి సమాజంలో ఆడపిల్లలు చదువులు మెరుగైన ఫలితాలు రాణిస్తున్నారు. బల్లవివాహాలు చేయకుండా ఆడపిల్లల భవిష్యత్తు బాటకు పునాది వేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు ఆశావర్కర్లు అంగన్వాడీ టీచర్లు మహిళా సంఘాలు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# ఆడపిల్ల పెళ్లికి ఆర్థిక సాయం అందజేసిన సర్పంచ్ కవితా కరుణాకర్ రెడ్డి



కేశంపేట ఏప్రిల్ 28 (నిజం చెపుతాం)కేశంపేట మండలం తొమ్మిదిరేకుల గ్రామంలో మానవతా దృక్పథాన్ని చాటుతూ గ్రామ సర్పంచ్ బీస కవితా కరుణాకర్ రెడ్డి ఆడపిల్ల పెళ్లికి చేయూత అందించారు. తాడూరు చిట్టెమ్మ--నర్సింలు దంపతుల కూతురు సంధ్య వివాహం ఈ నెల 29న జరగనున్న నేపథ్యంలో, వారి కుటుంబ పరిస్థితిని సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన కవితా కరుణాకర్ రెడ్డి రూ.10,000 ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నిరుపేద కుటుంబాల ఆడపిల్లల పెళ్లిళ్లకు సహాయం చేయడం తనకు ఆనందాన్ని ఇస్తుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవి నాయక్, వార్డు సభ్యులు గుత్తి చంద్రయ్య, కావలి వసంత, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు చిట్టి రెడ్డి వెంకట్ రెడ్డి, గుత్తి శేఖర్, రామ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కందన శివయ్య, నాగిళ్ల యాదయ్య, ఖజా అలీ, సుభాన్ రెడ్డి, కానుగుల చెన్నయ్య, కావలి చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా బీటీ రోడ్డు పనులు ప్రారంభం



కేశంపేట ఏప్రిల్ 28 (నిజం చెపుతాం)కేశంపేట మండల పరిధిలోని పాపిరెడ్డిగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని అవాజీమియా పడకల్ గ్రామంలో రూ.82 లక్షల వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్డు పనులకు ఘనంగా శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే శ్రీ వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరై పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారదిస్తోందని పేర్కొన్నారు. రోడ్డు నిర్మాణం పూర్తయిన తర్వాత గ్రామ ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయని, ప్రాంతీయ అభివృద్ధికి ఇది ఎంతో దోహదపడుతుందని తెలిపారు.

ఈ సందర్భంగా కీ.శే. తాండ్ర వీరేందర్ రెడ్డి చిరకాల కోరిక నెరవేర్చినందుకు ఎమ్మెల్యేకు మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు, గ్రామ అభివృద్ధి పనులు ప్రారంభం కావడంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడ వీరేష్, గ్రామ సర్పంచ్ శశిరేఖ యాదయ్య, మాజీ జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా తల్లిదండ్రుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**బందారం రెండవ అంగన్వాడి కేంద్రంలో, ఘనంగా తల్లిదండ్రులతో, గ్రాడ్యుయేషన్ డే సంబరాలు.**

**. ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించిన అంగన్వాడి ఉపాధ్యాయురాలు కవిత.**

**. తమ అబ్బాయి చదువు పట్ల అంగన్వాడి కేంద్రానికి గడియారం బహుమతి.**





దుబ్బాక ఇన్చార్జ్ 28( నిజంచెపుతాం ) దౌల్తాబాద్ మండలం షేర్ పల్లి బందారం గ్రామంలోని, రెండవ అంగన్వాడి కేంద్రంలో, ఘనంగా గ్రాడ్యుయేషన్ డే తల్లిదండ్రుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఉపాధ్యాయురాలు కవిత తమ పిల్లలు ఎలా చదువుతున్నారు. అని తల్లిదండ్రులకు తెలియజేయడానికి, వారి కళ్లముందు పిల్లలతో, నృత్య ప్రదర్శన, పిల్లలచే చదివించడం. పిల్లలతో, ఆటలు, మరెన్నో పిల్లలచే ప్రదర్శింపజేయడం జరిగింది. పిల్లల తల్లిదండ్రులు మాట్లాడుతూ, తమ పిల్లలు చాలా చక్కగా, చదువుకుంటున్నారని, ఆట పాటలు కూడా నేర్చుకోవడం చాలా సంతోషకరమని, అలాగే తమ పిల్లలను చాలా చక్కగా, విద్య గాని ఆహార విషయంలో, మంచి పోషక ఆహారం పిల్లలకు పెట్టడం చాలా సంతోషకరమని, అలాగే ప్రతి ఒక్కరూ, తమ పిల్లలను ప్రైవేటు స్కూల్లో చదివించకుండా, ప్రభుత్వ అంగన్వాడి సెంటర్ లో, చదివించాలని, కోరడం జరిగింది. జక్కుల శ్వేత, రాజేంద్రప్రసాద్ కుమారుడు ఐదు సంవత్సరాలు చదువుకున్నందుకు, అంగన్వాడి సెంటర్ కు, గడియారం బహుమతిగా, ఇవ్వడం జరిగింది. అంగన్వాడి ఉపాధ్యాయురాలకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో, ఉపాధ్యాయురాలు కవిత, ఆయమ్మ శ్యామల, పిల్లల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

# జనగణనలో స్వీయ నమోదు ను ప్రోత్సహించండి

**నూతన జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక**

నారాయణపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28( నిజం చెపుతాం)ఈరోజు నారాయణపేట జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలను స్వీకరించిన సిహెచ్ ప్రియాంక ఐఏఎస్ ని పి ఆర్ టి యు టి ఎస్ నారాయణపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈరోజు వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను, నోటు పుస్తకాలను అందజేశి, సన్మానం చేశారు.ఈ సందర్భంగా వారు జిల్లా విద్యాశాఖ వివరాలను అడగడంతో పాటు, ప్రస్తుతము నిర్వహిస్తున్న జనగణనలో ఇండ్ల గుర్తింపును ఉపాధ్యాయులు స్వీయ నమోదును చేసుకోవడంతోపాటు వారు నివసిస్తున్న ప్రాంతాలలో వారికి తెలిసిన అందరినీ స్వీయ నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. స్వీయ నమోదు పెరుగుదలకు పిఆర్టియు సంఘం ఆధ్వర్యంలో తప్పకుండా సహకరిస్తామని జిల్లా బాధ్యులు కలెక్టర్కి తెలియజేశారు. అదేవిధంగా జిల్లాలో విద్యారంగ అభివృద్ధికి అందరం కలిసికట్టుగా పనిచేద్దామని తాను అందరికీ అందుబాటులో ఉంటానని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షురాలు వరలక్ష్మి సంతోష్ కుమార్, శశిరేఖ బాలాజీ,జిల్లా అధ్యక్షులు యాద్గిర్ జనార్దన్ రెడ్డి, నారాయణపేట మండల అధ్యక్షులు ఎం. రఘువీర్,దామరగిద్ద మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సత్యనారాయణ రెడ్డి,రమేషు, జిల్లా సైన్స్ అధికారి భాను ప్రకాష్, రాష్ట్ర బాధ్యులు కే శ్రీనివాస్,జిల్లా బాధ్యులు విశ్వనాథ్, అరవింద్,బాలాజీ, పి అర్ టి యు సభ్యులు వెంకటేశ్వర్లు ,రైజావేగం, వేదవతి,శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



# పిడుగుపాటుకు రెండు కోడెల మృతి



కిసాన్ సాంగ్ జిల్లా విద్యుత్ ప్రముఖ మహిపాల్ కావలి కోరడం జరుగుతుంది

నారాయణపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28 ( నిజం చెపుతాం)నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం పిడంపల్లి గ్రామం నందు పిడుగుపాటుకు రెండు కోడెల మృతి పిడంపల్లి గ్రామ రైతు కావలి బిచ్చన్నకు చెందిన రెండు కమ్మ కోడలు పిడుగుపాటుకు చనిపోవడం జరిగిన సందర్భంగా రైతుకు రామారమే లక్ష నలభై వేల రూపాయల కోడెలు విపత్తుకు గురై నష్టపోవడం జరిగింది ఇట్టి విషయాన్ని గ్రామంలో ఉన్న రైతులందరూ భూమి గుడి బాధతో రైతును ఓదార్చడం జరిగింది ఇట్టి విషయము గ్రామ కార్యదర్శికి సర్పంచుకు మరియు తాసిల్దార్ కు ఫిర్యాదు చేయడం జరిగింది కావున రైతు కుటుంబాన్ని ఆదుకొని రైతుకు నష్టపరిహారం అందించవలసిందిగా భారతీయ

# ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.





నారాయణఖేడ్ ఏప్రిల్ 28(నిజం చెపుతాం):సంగారెడ్డిజిల్లా, నారాయణఖేడ్ మండల పరిధిలోనీ తుర్కపల్లి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగికి మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత వైద్య సిబ్బందిపై ఉందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పేర్కొన్నారు.మంగళవారం నారాయణఖేడ్ మండలం తుర్కపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో నిర్వహణ విధానాన్ని సమగ్రంగా పరిశీలించారు. రిజిస్టర్లు తనిఖీ చేయడంతో పాటు ల్యాబ్, ఫార్మసీ తదితర విభాగాలను పరిశీలించారు.ఆసుపత్రికి వచ్చిన రోగులతో కలెక్టర్ మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీశారు. గర్భిణులతో ప్రత్యేకంగా మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవలు, చెకప్‌లు క్రమం తప్పకుండా జరుగుతున్నాయా అనే విషయాలను తెలుసుకున్నారు.ఆసుపత్రిలో డాక్టర్లు, సిబ్బంది సమయపాలన పాటిస్తున్నారా, అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయా అనే అంశాలపై సంబంధిత అధికారులను ప్రశ్నించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇతర అత్యవసర మందులు అందుబాటులో ఉన్నాయని మెడికల్ ఆఫీసర్ తెలిపారు.

ప్రతి రోజు ఇన్‌పేషెంట్స్, ఔట్‌పేషెంట్స్ సంఖ్య, గర్భిణీల చెకప్‌లు, అందుబాటులో ఉన్న పరీక్షలు, ప్రతి నెల జరిగే ప్రసవాల సంఖ్య తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించడం ద్వారా ప్రజల్లో విశ్వాసం పెంపొందించాలన్నారు. ముఖ్యంగా సాధారణ ప్రసవాల సంఖ్య పెరిగేలా వైద్యులు కృషి చేయాలని సూచించారు.

కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఉమా హారతి, తహసీల్దార్ హసినబెగం,ఎంపీడీవో, మెడికల్ ఆఫీసర్, తదితరులు పాల్గొన్నారు.

# కాళాపూర్ గ్రామంలో భూ సేకరణకు వ్యతిరేకంగా నిరాహార దీక్షలకు సిపిఎం మద్దతు





నిజం ప్రతినిధి : పరిగి నియోజకవర్గం పరిగి మండలం కాళాపూర్ గ్రామంలో దాదాపు 1200ఎకరాల భూ సేకరణకు వ్యతిరేకంగా భూ నిర్వాసితులు నేటికీ 34 రోజు ల నుండి నిరాహార దీక్షలు ప్రారంభించిన కానీ ఎటువంటి ఫలితం లేక పోవదతో నేడు ఈ రొండు గ్రామాలకు తోడుగా సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వేస్లీ ఈ కార్యక్రమంకు మద్దత్తు ఇవ్వడానికి కల్లాపూర్ రాపోల్ గ్రామాల భూ భాధితులకు అండగా నిలిచి వారికీ సంపూర్ణ మద్దత్తును ధైర్యాన్ని నింపడానికి వచ్చినట్లు వారు చెప్పారు అలాగే జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం వెంకటయ్య మాట్లాడుతూ . ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్ ద్వారా గ్రామంలోని రైతుల భూములను సేకరించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. అయితే ఈ ప్రక్రియలో రైతుల అభిప్రాయం తీసుకోకపోవడం, గ్రామ సభ నిర్వహించకపోవడం పట్ల స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రత్యేకంగా, భూ సేకరణకు ముందు తప్పనిసరిగా నిర్వహించాల్సిన సోషల్ ఇంపాక్ట్ అసెస్మెంట్ (ఎస్ ఐ ఏ ) సరైన విధంగా చేయకపోవడం లేదా పూర్తిగా పక్కన పెట్టడం చట్ట విరుద్ధమని రైతుల పక్షాన ఆయన మాట్లాడారు . ఎస్ ఐ ఏ ద్వారా గ్రామ ప్రజల జీవనోపాధిపై, పర్యావరణంపై, సామాజిక పరిస్థితులపై ప్రభావం అంచనా వేయాల్సి ఉండగా, ప్రభుత్వం ఆ ప్రక్రియను నిర్లక్ష్యం చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అయన విమర్శించారు అదేవిదంగా ఈ దీక్షలకు సిపిఎం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుంది అని చెప్పారు ఈ కార్యక్రమంలో ఆర్ వెంకట్ రాములు జిల్లా కార్యదర్శి మహిపాల్ ఎం డి హబీబ్ నాయకులు సత్యయ్య పాల్గొని దీక్షలను సందర్శించి ఐక్యత తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతుల అనుమతి లేకుండా, సరైన పరిహారం లేకుండా, ఎస్ ఐ ఏ లేకుండా భూములు సేకరించడం అన్యాయం మరియు చట్ట విరుద్ధమని పేర్కొన్నారు.

కాళపూర్, రాపోల్ భూ నిర్వాసితులకు న్యాయం జరిగే వరకు సిపిఎం వారి పోరాటానికి అండగా నిలుస్తుందని, ప్రభుత్వం వెంటనే భూ సేకరణ నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గ్రామ ఉప సర్పంచ్ గ్రామ పెద్దలు జంగయ్య మాజీ ఉప సర్పంచ్ జంగయ్య గ్రామరైతంగం పాల్గొనడం జరిగింది.

# పెట్రోల్ కొరతతో వాహనాలు బంకుల ముందు బారులు తీస్తున్న వైనం



నిజం ప్రతినిధి : పరిగి నియోజకవర్గం పరిగి నియోజకవర్గ పరిధిలో భారత్ హెచ్ పి పెట్రోల్ డీజిల్ కోసం పరిగి పట్టణంలోని భంక్ లలో బారులు తీరిన వాహనాలు కిలోమీటర్లు దూరం ట్రాఫిక్ అంతరాయం రాష్ట్రంలో మళ్ళీ పెట్రోల్ కొరత ఉ ందని ప్రజలు అయోమయం లో పెట్రోల్ బంకుల వద్ద బారులు తీరుతున్నారు అవసరాలకు మించి పెట్రోల్ వాడటం వలన ఈ పెట్రోల్ అంతరాయం ఏర్పడుతుంది అని పెట్రోల్ యాజమాన్యం చెప్పుచున్నారు ఇప్పటివరకు మాకు ఎలాంటి ఉత్తర్వులు రాలేదు రాష్ట్రంలో పెట్రోల్ కొరత ఉన్నదని ప్రభుత్వం నుండి ఎలాంటి సర్క్యులర్ ( నోటీసులు ) రాలేదని కొందరు ఏదో అపోహలు సృష్టించ్చారని దానిని ఎవ్వరు పట్టించుకోవద్దు అని వాహనదారులు ఇబ్బంది పడొద్దని పెట్రోల్ బ్యాంకులల్లో సరిపడా పెట్రోల్ డీజిల్ ఉందని భంక్ యజమానులు చెప్పుతున్నారు ఐనా కానీ వినియోగదారులు పెట్రోల్ లేదని అపోహలతో ఒకేసారి ట్యాంక్ ఫుల్ చేసుకోవడం వలన ఈ అంతరాయం ఏర్పడుతుంది అని వారు చెప్పుచున్నారు అవసరానికి మించి పెట్రోల్ వాడడం వలన కొన్ని బంకుల్లో నో స్టాక్ బోర్డులను పెట్టి ప్రజలను ఇంకా ఇబ్బందులకు గురి చేస్తున్నారు మొన్నటికీ మొన్న గ్యాస్ సిలిండర్ల కొరతతో బాధపడుతున్న సమయంలో మళ్ళీ ఇప్పుడు పెట్రోల్ డిజిల్ కొరతతో సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని పలువురు అభిప్రాయం వ్యక్త పరుస్తున్నారు



# మరకద్రవ్యాలు గాంజా డ్రగ్స్ బారి నుండి పిల్లల్ని రక్షించుకోవాలి

### ఎస్సై రవీంద్రనాయక్



నేరేడుచర్ల, ఏప్రిల్ 28/నిజం చెపుతాం న్యూస్ : నేరేడుచర్ల పోలీస్ 28/4/2026.మాదకద్రవ్యాలు గాంజా ఇలాంటి డ్రగ్స్ బారి నుండి మన పిల్లలను మన సమాజాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉన్నదని నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న ఐదవ అంశం పిల్లల భద్రత మాదకద్రవ్యాల నిర్మూలన సందర్భంగా ఈరోజు ఎస్పీ గారి ఆదేశాల మేరకు నేరేడుచర్ల మండల కేంద్రంలో మాదకద్రవ్యాల నిర్మూలనపై పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై రవీందర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలను నిర్మూలించి వాటి భారీ నుండి మన పిల్లలను మన సమాజాన్ని రక్షించుకోవడం అందరి బాధ్యత అని తెలియజేశారు. డ్రగ్స్ వినియోగించడం వల్ల యువత జీవితం నాశనం అవుతుందని అనారోగ్యాల పాలవుతారని జీవితం అర్ధంతరంగా ముగుస్తుందని తెలియజేశారు. మాదకద్రవ్యాలను గంజాయి లాంటి డ్రగ్స్ ను నిర్మూలించాల్సిన బాధ్యత మన అందరిపై ఉన్నదని దీనికి సంబంధించిన సమాచారాన్ని పోలీసు వారికి అందించాలని తెలియజేశారు.

# హుజూర్నగర్ లో పెట్రోల్ బంకు వివాదం




హుజూర్నగర్ మండలం ఏప్రిల్ 28 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ మండలం వేపల సింగారం గ్రామ పరిధిలో ఉన్న బైపాస్ రోడ్డుపై ఎ ్రా పెట్రోల్ బంక్ లో వినియోగదారులకు ఇబ్బందులు కలిగించే విధంగా వ్యవహరిస్తున్నారు ఆరోపణలు వేలువడుతున్నాయి స్థానికులు చెప్పిన ప్రకారం బంక్ లో ఒక లీటర్ ఇంజన్ ఆయిల్ కొనుగోలు చేస్తే వెయ్యి రూపాయలు పెట్రోల్ ఇస్తాన్నారని తెలిపారు దీనిపై వాహనదారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు ఇలాంటి షరతులు విధించడం వినియోగదారుల హక్కులకు విరుద్ధమని సంబంధిత అధికారులు వెంటనే స్పందించి బంక్ యజమానిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ నుంచి భాజపాలోకి పోనని దేవుడిపై ఒట్టేసి చెప్పగలవా

### బి ఆర్ ఎస్ మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి



హుజూర్నగర్ మండలం ఏప్రిల్ 28 నిజం చెపూతాం న్యూస్ హుజూర్నగర్ మండలం లింగగిరి గ్రామంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న టిఆర్ఎస్ మాజీ జెడ్పిటిసి కొప్పులు సైదిరెడ్డి మాట్లాడుతూ అబద్ధపు పునాదులపై అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన బట్టి ఆయన భారతీయ జనతా పార్టీ కేంద్ర మంత్రులతో అడుగుతున్న విధానాని చూస్తుంటే కాంగ్రెస్ పార్టీ నిండా ముంచి భాజపాలోకి చేరేలా ఉందని జ్యోతిష్యం చెప్పారు భవిష్యత్తులో భారతీయ జనతా పార్టీలో చేరనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సూటిగా ప్రశ్నించారు ఉద్యమ నేత కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రజలు చిరకాల స్వప్న తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పది సంవత్సరాల అభివృద్ధి సంక్షేమలు తెలంగాణను దేశానికి ఆదర్శంగా నిలిపిన నేత కేసీఆర్ రెండున్నర సంవత్సరాల కాంగ్రెస్ అరాచక పాలన అసెంబ్లీలో ప్రజాక్షేత్రంలో ను ఎండగడుతూ తెలంగాణ అస్తిత్వ పతాకాన్ని ఎగరవేస్తున్న బిఆర్ఎస్ పార్టీనీ పార్టీ పని అయిపోయిందని కారు కూతల కోస్తున్న రేవంత్ రెడ్డికి చరిత్ర ఏ మాత్రం తెలిసినట్టు లేదన్నారు ా ా హ్యూమ్ అనే రిటైర్డ్ బ్రిటిష్ సివిల్ సర్వెంట్ స్థాపించిన జాతీయ కాంగ్రెస్ పార్టీని భారతదేశానికి స్వతంత్ర వచ్చిన తర్వాత భారత జాతీయ కాంగ్రెస్ రద్దు చేయాలని జాతిపిత మహాత్మా గాంధీ అన్నది తెలియకపోవడం లేదు వారు అజ్ఞానానికి నిదర్శనం అన్నారు మహాత్మా గాంధీ ఆభిప్రాయంలో కాంగ్రెస్ ప్రధాన ఉద్దేశం స్వతంత్ర సాధించడమే ఆ లక్ష్యం నెరవేరిన తర్వాత రాజకీయ పార్టీగా కాంగ్రెస్ ను రద్దుచేసి దాని సామాజిక సంస్థగా మార్చాలని భావించిన అధికారం కోసం గాంధీజీ గాంధీ ప్రతిపాదనను అమలు చేయకుండా చెట్టు పేరు చెప్పి నేటికీ ఓట్లు అడుకుంటున్నారని ఎద్దువా చేశారు కాంగ్రెస్ పార్టీ స్థాపించిన ఉ ద్దేశం దాని లక్ష్యం నెరవేరిన తర్వాత కూడా కొనసాగించడం దేశ ప్రజలను మోసం చేయటమే అన్నారు ఆయన 2019 2024 లో 17వ 18 లోక్సభకు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచింది52 స్థానాలు 99 స్థానాలతో కాంగ్రెస్ పార్టీ దేశంలో అవమాన దశ కు చేరుకుందన్న వాస్తవాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీలుసుకుంటే మంచిదని అన్నారు ఈ కార్యక్రమంలో మండల మాజీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ నబీ సర్పంచులు కట్టా శ్రీనివాస్ అద్దంకి సైదేశ్వర రావు మాజీ సర్పంచ్ లు గుజ్జుల సుజాత అంజిరెడ్డి షేక్ ఆలీ మండల నాయకులు కట్టా సతీష్ కాసర నాగేశ్వరరావు వార్డు సభ్యులు శాఖమూరీ పాపారావు ఎండి మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు

# గారకుంట తండా గ్రామం లో కృషి విజ్ఞాన్ కేంద్రం ద్వారా కుట్టుశిక్షణ సెంటర్ ప్రారంభం

### కార్యక్రమాన్ని ప్రారంభించిన గృహ విజ్ఞాన శాస్త్రవేత్త యన్ సుగంధి



గరిడేపల్లి ఏప్రిల్ 28 (నిజం చెపుతాం) గరిడేపల్లి మండలం గారకుంట తండా గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా మహిళలకు, యువతులకు రెండు నెలల కుట్టుశిక్షణ కార్యక్రమాన్ని గృహ విజ్ఞాన శాస్త్రవేత్త ఎన్. సుగంది ప్రారంభించినారు. మంగళవారం ప్రారంభమైన ఈ శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతు, యువతులు, మహిళలను ఉద్దేశించి కుట్టు మిషన్లతో దుస్తుల తయారీలో తగు వృత్తి నైపుణ్య శిక్షణ ను మాస్టర్ ట్రైనర్ ద్వార వివిధ రకాల దుస్తులను కుట్టడం నేర్చు కొనేల ప్రాక్టికల్ శిక్షణ ను ఇస్తున్నామని తదుపరి బ్యాంకుల ద్వార రుణ సదుపాయం పొందటానికి కూడ అవగాహన కల్పిస్తూ తోడ్పాటు అందిస్తామని ఈ అవకాశాన్ని

ఉపయోగించుకుని మహిళలు స్వయం ఉపాధి పొందాలని సూచించారు. విస్తరణ విభాగం శాస్త్రవేత్త పి. అక్షయ్ యువతులు మరియు గృహిణులు వారియొక్క కాళీ సమయంలో దుస్తులను కుట్టుకుని దుస్తుల తయారీ ద్వారా ఖర్చులను ఆదా చేసుకోవచ్చని మరియు దీని ద్వారా స్వయం ఉపాధిని కూడా పొందవచ్చని ఈ అవకాశాన్ని యువతులు సద్వినియోగం చేసుకుంటారని తెలియజేశారు. మరియు గ్రామ సర్పంచ్ అరుణ రమేష్, నరేందర్ నాయక్ యువ కార్యకర్తలు, పాల్గొన్నారు. మరియు యువతులకు టైలరింగ్ కిట్లు పంపిణీ చేశారు.

# ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ కిట్స్ పంపిణీ.

నేరేడుచర్ల, ఏప్రిల్ 28/నిజం చెపుతాం న్యూస్ :నేరేడుచర్ల మండలం పుల్గంబండ తండ గ్రామపంచాయతీలో మంగళవారం ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు ఎండ తీవ్రత నుండి ఇబ్బంది కలగకుండా ఓఆర్ఎస్ కిట్స్ ను సర్పంచ్ బానోతు మంగమ్మ, ఎంపీడీవో సోమసుందర్ రెడ్డి పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీఓ.బి శేఖర్ ఫీల్డ్ అసిస్టెంట్, వార్డ్ మెంబర్లు ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్పస్వామి జన్మ, ఉత్తరా నక్షత్ర సందర్భంగా భక్తులు మజ్జిగ పంపిణీ కార్యక్రమం.

**చిన్నపల్లి శ్రీనివాస్ గురుస్వామి ఆధ్వర్యంలో.**



నేరేడుచర్ల, ఏప్రిల్ 28(నిజం చెపుతాం న్యూస్ ):నేరేడుచర్ల ది.28.4.2026 మంగళవారం శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామివారి జన్మ నక్షత్రం ఉత్తరా నక్షత్రం సందర్భంగా అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి రాష్ట్ర సభ్యులు చిన్నపల్లి శ్రీను గురు స్వామి ఎడవెల్లి శ్రీదేవి సత్యనారాయణ రెడ్డి సట్టు విజయనిర్మల నాగరాజు బుడగబోయిన రామకృష్ణ పంగ శ్రీను నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హాయంలోనే గ్రామాల అభివృద్ధి

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి**



గరిడేపల్లి ఏప్రిల్ 28 (నిజం చెపుతాం) కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి అన్నారు. గత పంచాయతీ ఎన్నికల్లో గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీల్లో భాగంగా గ్రామంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లు, సీసీ డ్రైనేజీ లను వారు మంగళవారం రోజు గారకుంట తండాలో గ్రామ సర్పంచ్ బాణోతు అరుణ రమేష్ నాయక్ తో కలిసి ఆయన పర్యవేక్షించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ, స్థానిక మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో గరిడేపల్లి మాజీ సర్పంచ్ బాణోతు సైదానాయక్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సురభి సైదులు, ఉప సర్పంచ్ గౌతమి సుధాకర్, వార్డు సభ్యులు జలేంధర్, జయరాం, ఝాన్సీ, గ్రామ పెద్దలు బాలు, భంగి, దేవ్లా తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ కార్మికుల పర్వదినం
# మేడే ను జయప్రదం చేయండి

**వాడ వాడలా ఎర్రజెండాలను ఎగురవేయండి**

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు**




గరిడేపల్లి ఏప్రిల్ 28(నిజం చెపుతాం)ప్రపంచ కార్మికుల పర్వ దినం మే - డే ను జయప్రదం చేయాలని, మండలం లోని అన్ని గ్రామాలలో ఎర్రజెండాలను ఎగుర వేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు, పార్టీ శ్రేణులకు, కార్మికులకు పిలుపునిచ్చారు. గరిడేపల్లి మండల కేంద్రంలో మంగళవారం రోజు సిపిఐ మండల కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

మండలం లోని అన్ని గ్రామాలలో ఏఐటీయూసీ అనుబంధ సంఘాల కార్మికులు, సిపిఐ కార్యకర్తలు, ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే ను వాడ వాడలా గ్రామ గ్రామాన ఎర్రజెండాలు జెండాలని ఎగరవేసి మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య ఏఐటీయూసీ జిల్లా నాయకులు త్రిపురం సుధాకర్ రెడ్డి,సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు, యడ్ల అంజిరెడ్డి, కుందూరు వెంకటరెడ్డి, చేవ్వా వెంకన్న, మామిడి శ్రీను, పోకల ఆంజనేయులు, పందిరి నాగయ్య, ప్రతాని సైదులు, ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు పంగ సైదులు, మెండే లింగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు తాళ్ల తిరపయ్య, వేశాల ఆంజనేయులు, గోవిందు, నబిసాహెబ్, తదితరులు పాల్గొన్నారు.

# కోదండ రామాలయంలో ఆంజనేయస్వామి ప్రత్యేక అభిషేకాలు.

నేరేడుచర్ల, ఏప్రిల్ 28/నిజం చెపుతాం న్యూస్ :కోదండ రామస్వామి వారి దేవస్థానం నేరేడుచర్ల మంగళవారం సందర్భంగా విశేష పంచామృత అభిషేకం నేరేడుచర్ల లోని తాసిల్దార్ కార్యాలయం సమీపంలోని కోదండ రామాలయంలో

మంగళవారం సందర్భంగా అంజనేయ స్వామి విశేష పంచామృత అభిషేకం తమలపాకులతో పూజ కార్యక్రమం నిర్వహించారు శ్రీ కోదండ రామాలయం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకుతీర్థ ప్రసాద అందించారు ఈ కార్యక్రమంలో దేవాలయకమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు



# గరిడేపల్లిలో రైతు ముందుకు శాస్త్రవేత్తలు కార్యక్రమం


**కార్యక్రమానికి అధ్యక్షత వహించిన గ్రామ సర్పంచ్**



గరిడేపల్లి ఏప్రిల్ 28 (నిజం చెపుతాం)తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమములో బాగంగా మంగళవారం రోజు గరిడేపల్లి గ్రామంలో గల రైతువేదిక వద్ద గౌరన గరిడేపల్లి గ్రామ సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమములో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయం నుంచి డాక్టర్ సుకుమార్, డాక్టర్ శ్రీనివాసరెడ్డి పాల్గొని రైతులకు సాగు పద్ధతుల గురించి సలహాలు, సూచనలు ఇప్పటం జరిగింది. ఈ కార్యక్రమములో భాగంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతు యూరియా మరియు ఇతర రసాయన ఎరువుల వాడకాన్ని గననీయంగా తగ్గించాలని, నేల ఆరోగ్యాన్ని కాపాడటానికి భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా మాత్రమే ఎరువులని వాడాలని తెలియచేయటం జరిగింది. అధేవిధముగా మార్కెట్లో ఆధిక రేటింగ్ మరియు దిగుబడిని ఇచ్చే వ్యవసాయ విశ్వ విధ్యాలయము నుంచి వచ్చిన సన్న వరి రకం వంగడాలు బిపిటీ - 5204, తెలంగాణ సోనా, కెఎన్ఎం--1638 వంటి రకాలు సాగు చేసుకోవాలని తెలియ చేయటం జరిగినది. ఈ కార్యక్రమములో సర్పంచ్ మాట్లాడుతు రైతులు ఒకేరకమైన పంటను వేయకుండా పప్పు దాన్యాలు, నూనె గింజలు మరియు కూరగాయల సాగు చేసుకోని. పచ్చిరొట్ట పంటల సాగు చెపట్టటము ద్వారా నేల సారాన్ని పెంపోందించుకోవాలని తెలియ చేశారు. ఈ కార్యక్రమములో మండల వ్యవసాయ అధికారి ప్రియతంకుమార్, విస్తరణాధికారులు, హిమబిందు, త్రివేణి, శారధ, రైతులు చంద్రారెడ్డి, కాకునూరి వెంకట్ రెడ్డి, శ్రీనివాస రెడ్డి, అఖిల్, కృష్ణ, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్స్ ఐక్యంగా పోరాడి .
# డిమాండ్లను పరిష్కరించుకోవాలి

**పి ఆర్ సి లు, డిఆర్, ఆరోగ్యశ్రీ కార్డులు ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలి.**



నేరేడుచర్ల, ఏప్రిల్ 28(నిజం చెపుతాం న్యూస్ ):నేరేడుచర్ల పెన్షనర్స్ భవన్ లో పూర్ణచంద్రరెడ్డి
-అధ్యక్షతన 16 వ సామూవక జన్మదిన వేడుకలుమంగళవారం పెన్షనర్స్ కార్యాలయంలో నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతు పెన్షనర్సకో ఎంతో ప్రాముఖ్యమైన ఆరోగ్యకార్డులు మంజూరు చేయాలని ప్రభుత్యం వద్ద పెండింగ్ పెనసర్స్ బకాయిలు , పిఆర్సీలు,డిఆర్ లను అమలు చేయాలని, పెన్షనర్స్ అందరూ ఐక్యంగా ఉండి ప్రభుత్వంపై పోరాడి తమ డిమాండ్లను సాంధించు కోవాలని పిలుపు ఇచ్చారు. జన్మదిన వేడుకలలో భాగంగా ఉప్పల లక్ష్మారెడ్డి చిని బండారు కృష్ణయ్యవారిని పూల మాల, శాలువతో ఘనంగా సన్మానించినారు,ఈకార్యక్రమంలో పి.సత్యనారాయణబి.బుద్ధారెడ్డి,బిసుందరయ్య,లక్ష్మికాంతమ్మ,, జయసుధర్ రావు, కృష్ణారావు,బిథెరీస దైవ భిక్షం జగన్నాథం శ్రీనివాసరవు మంగయ్య తదితరులు పాల్గొన్నారు

# పెట్రో సంక్షోభం!


కేంద్రంలో నరేంద్ర మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం ఏర్పడిన తరువాత దేశ ప్రజలకు ఏదో ఒక కారణంతో క్యూలలో పడిగాపులు కాయడం అలవాటుగా మార్చుకోవాల్సిన అనివార్య పరిస్థితులు ఏర్పడుతున్నాయి. నోట్ల రద్దుతో ప్రారంభమైన ఈ క్యూల పరంపర, కరోనా మహమ్మారి కాలంలో విశ్వరూపం దాల్చింది. అప్పట్లో కూరగాయలు, ఇతర అత్యవసర వస్తువుల నుండి ఆసుపత్రుల్లో బెడ్లు, ఆక్సిజన్ సిలిండర్లు, చివరకు శ్మశానాల్లో అంత్యక్రియల వరకూ క్యూలు తప్పని పరిస్థితి నెలకొంది. ఆ పరంపరలోనే తాజాగా పెట్రోల్ బంకుల ముందు క్యూలను చూడాల్సి ఉంది. నిజానికి ఇది దాదాపు నెల రోజుల క్రితం గ్యాస్ ఏజెన్సీల ముందు సిలిండర్ల కోసం కనిపించిన క్యూలకు కొనసాగింపే. ప్రభుత్వ యంత్రాంగంలో అప్పటి నుండి లోపించిన ముందుచూపు ఫలితమే ఈ తాజా క్యూలు. రాష్ట్రవ్యాప్తంగా పెట్రోల్ బంకుల ముందు 'నో స్టాక్' బోర్డులు, తెరిచి ఉంచిన బంకుల వద్ద కిలోమీటర్ల మేర కనిపించే క్యూలు పరిస్థితి తీవ్రతకు నిదర్శనం. ప్రభుత్వ లెక్కల ప్రకారం రాష్ట్రంలో 4,500కి పైగా పెట్రోల్ బంకులు ఉండగా, వాటిలో 421 మూతపడ్డాయి. అసోసియేషన్ లెక్కల ప్రకారం దాదాపు 1,500 బంకులు మూతపడ్డాయి. వాస్తవానికి ఈ సంఖ్య ఇంకా ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. విజన్‌లకు ప్రతిరూపంగా తనను తాను చెప్పుకునే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హడావిడిగా నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఈ సంక్షోభ బాధ్యతను అధికారుల మీద, కింది స్థాయి యంత్రాంగంపై నెట్టివేయడానికి ప్రయత్నించడం విస్మయం కలిగిస్తోంది.

ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు ఏకపక్షంగా యుద్ధానికి దిగిన వెంటనే ఇంధన రంగంలో సంక్షోభం తప్పదన్న సంకేతాలు వచ్చాయి. నిపుణుల్లోనే కాదు, సాధారణ ప్రజల్లోనూ ఈ విషయం చర్చనీయాంశమైంది. యుద్ధం ప్రారంభమైన మొదటి వారంలోనే ఆయిల్ కంపెనీలు పెట్రోల్ బంకులకు అరువు ఇవ్వడం మానేశాయి. ముందస్తు చెల్లింపులు చేస్తేనే ఇంధనాన్ని అందిస్తామని చెప్పడంతో పాటు ఆ విధానాన్ని అమలు చేయడం ప్రారంభించాయి. అప్పటి నుంచే రాష్ట్రంలో బంకుల ముందు 'నో స్టాక్' బోర్డులు కనిపించడం ప్రారంభమైంది. ఈ విషయం అప్పుడే ప్రభుత్వ దృష్టికి వెళ్లినా, కనీస స్పందన కూడా కనిపించలేదు. ఇప్పుడు ప్రజలు అతిగా భయపడుతున్నారనో, అధికారుల నిర్లక్ష్యమని బుకాయించడం దారుణం. క్యూల మాదిరిగానే ఎన్నికల తరువాత ధరలు పెరగడం కూడా మోడీ పాలనలో ప్రజలకు అలవాటైపోయింది. వివిధ రాష్ట్రాల్లో జరుగుతున్న ఎన్నికల ప్రక్రియ ముగిసిన వెంటనే పెట్రో ఉత్పత్తుల ధరలు పెరగడం ఖాయమని ప్రజలు భావిస్తున్నారు. దీనికి అనుగుణంగానే ఆయిల్ కంపెనీలు తమ సరఫరాలను తగ్గించాయి. ఫలితంగా అనేక జిల్లాల్లో రోజువారీ అవసరాలకు అవసరమైన ఇంధనంలో 50 నుండి 60 శాతం మాత్రమే సరఫరా అవుతోందని సమాచారం. వాస్తవం ఇది కాగా, ప్రజలు భయంతో ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారని నెపం వారిపై మోపడం బాధ్యతారహితం.

ఒక్క మాటలో చెప్పాలంటే, ఈ సంక్షోభం సాధారణ పరిపాలనా లోపం కాదు. ఇది ముందస్తు ప్రణాళికల లేమి, సంక్షోభ నిర్వహణ వైఫల్యం! అక్షరాలా నిలువెత్తు నిర్లక్ష్యం! దక్షిణాది రాష్ట్రాల్లో ఎక్కడా లేని డబుల్ ఇంజిన్ సర్కారు మన రాష్ట్రంలో ఉండటంతో ఈ అన్ని లోపాలు కలిసి ఒక్కసారిగా ప్రజలపై దాడిచేస్తున్నట్టు కనిపిస్తోంది. ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా యుద్ధ ప్రాతిపదికపై పెట్రోల్, డీజల్‌ను ప్రజలకు అందుబాటులోకి తేవాలి. ఆయిల్ కంపెనీలు చేసే సరఫరాను కట్టుదిట్టంగా పర్యవేక్షించాలి. సరఫరా తీరుతెన్నులపై ఎప్పటికప్పుడు స్పష్టమైన సమాచారం ప్రజలకు అందించాలి. నిత్య జీవితంలో ఒక భాగమైపోయిన పెట్రో ఉత్పత్తుల విషయంలో కొరత ఉండదన్న భరోసాను, ఎన్నికల తరువాత కూడా వాటి ధరలు పెరగవన్న నమ్మకాన్ని ప్రజలకు కలిగించాలి. ఆ దిశలో తాము ఆక్సిజన్ ఇస్తున్న కేంద్ర ప్రభుత్వంపై టిడిపి, జనసేన ఒత్తిడి తీసుకురావాలి.

# ఫిరాయింపుతో పునీతులు!

కమలం పార్టీ పాలనలో సాగుతున్న ఫిరాయింపులతో ప్రజాస్వామ్యం పరిహాసం పాలవుతోంది. ఇడి, సిబిఐ వంటి కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలు దాడులు చేయడం...నిందితులుగా ఆరోపించబడినవారు ఆ తరువాత అధికార పార్టీలో చేరి తమ పంకిలాన్ని కడిగేసుకుని 'పునీతుల'వుతున్నారు. ఆ క్రమంలో తాజాగా ఆప్ రాజ్యసభా పక్షం విలీనం సంభవించింది. రాఘవ్ చద్దా దుర్బుద్ధిని గమనించిన ఆప్ ఆయనను రాజ్యసభలో డిప్యూటీ లీడర్ పదవి నుంచి తప్పించింది. దాంతో రాఘవ్ చద్దా ఆగ్రహం వ్యక్తం చేయడంతోపాటు ఆప్‌లో చాలా కీలక పరిణామాలు చోటు చేసుకుంటాయని హెచ్చరించడం ఈ పరిణామాలకు సూచిక. డిప్యూటీ లీడర్ పదవిని పొందిన అశోక్ కుమార్ మిట్టల్ నివాసంలోనూ ఆయన సంస్థ (లవ్లీ యూనివర్శిటీ)కి సంబంధించిన తొమ్మిది ప్రదేశాలలో ఈ నెల 15న ఇడి సోదాలు నిర్వహించింది. ఫారిన్ ఎక్స్ఛేంజ్ మేనేజ్‌మెంట్ యాక్ట్ (ఎఫ్ఇఎంఎ) కింద మిట్టల్, ఆయన కుమారుడిపై మనీ లాండరింగ్ కేసులో దర్యాప్తు చేస్తున్నామన్నారు. సరిగ్గా పది రోజులు తరువాత ఆయన సహా ఏడుగురు ఎంపీలు ఆప్‌కు రాజీనామా చేసి బిజెపిలో చేరారు. గత కొంత కాలంగా ఆప్‌తో విభేదిస్తున్న ఆ పార్టీ ఎంపీ స్వాతి మాలివాల్ ఒంటరిగా బయటకు వస్తే పదవి పోతుందని భావించి వేచి చూసి ఇప్పుడు వారితో చేతులు కలిపారు. మిట్టల్ పై గానీ ఈ ఏడుగురికి సంబంధించిన వారెవరిపైనా ఇక కేంద్ర దర్యాప్తు సంస్థల నీడ కూడా పడదు. కమల తీర్థం పుచ్చుకోవడంతోనే వారంతా పునీతులైపోతారు. అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ, కేంద్ర మంత్రి పూరీ వంటి అనేక మంది ఈ బాపతు ఫిరాయింపుదారులే కదా! అయితే ఫిరాయింపులవంటి వక్ర మార్గాల్లో అధికారాన్ని నిలబెట్టుకున్నప్పటికీ వారు ప్రజల ముందు పలుచన కాక మారరు.ఆప్ రాజ్యసభ సభ్యుల్లో మూడింట రెండొంతుల మంది రాజ్యాంగ నిబంధనల ప్రకారం బిజెపిలో విలీనం అవుతున్నామని చెప్పడంతోపాటు రాఘవ్ చద్దా ప్రధాని నరేంద్రమోడీపై ప్రశంసలు కురిపించడం షరా మామూలే!ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం ఏ పార్టీకి చెందిన సభ్యులైనా వ్యక్తిగతంగా రాజీనామా చేసి వేరే పార్టీలో చేరితే వారి పదవి పోతుంది కాని, పార్టీకి చెందిన మొత్తం సభ్యుల్లో మూడింట రెండొంతుల మంది మరో పార్టీలో విలీనమైతే వారిపై అనర్హత వేటు పడదు. రాజ్యసభలో ఆప్‌కు మొత్తం పది మంది సభ్యులుండగా, అందులో ఏడుగురు బిజెపిలోకి ఫిరాయించడంతో తమ ఎంపి పదవులను కాపాడుకోవడంతోపాటు బిజెపికి రాజ్యసభలో బలం పెంచారు. ఆ విధంగా బిజెపి బలం పెరగడానికి కేంద్ర దర్యాప్తు సంస్థలు సహకరించాయన్నమాట. ఫిరాయించిన ఏడుగురిలో ఆరుగురు పంజాబ్ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నవారే. మరో పది నెలల్లో పంజాబ్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తరుణంలో అక్కడి ఆప్ ప్రభుత్వానికిది పెద్ద రాజకీయ సవాలుగా మారింది. పంజాబ్ ప్రజలకు బిజెపి మరోసారి వెన్నుపోటు పొడిచిందన్న ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ మాటలు అక్షర సత్యాలు. గతంలో మాజీ ముఖ్యమంత్రి అమరీందర్ సింగ్ వంటి ఫిరాయింపుదార్లను ముందుపెట్టినా బిజెపికి పరాభవం తప్పలేదు. ఇప్పుడూ పంజాబ్ ప్రజలు అలాగే వ్యవహరించక మానరు.కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రతిపక్ష పార్టీల నేతలపై ఇడి, సిబిఐ, ఐటి, ఎన్ఐఎ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలను ఉపయోగించి, తద్వారా ఆయా నేతలను తమ పార్టీలో చేర్చుకోవడం బిజెపికి అలవాటుగా మారింది. అలా కాకపోతే ఆయా ప్రాంతీయ పార్టీలను చీల్చి వారే వేరు కుంపటి పెట్టుకున్నట్టు నటింపజేస్తుంది. 2014 నుంచి ఎన్నికల్లో ప్రజల ఓట్లతో తాను నేరుగా గెలవలేని రాష్ట్రాల్లో బిజెపి అనుసరిస్తున్న కుటిల నీతి ఇదే! ప్రజాస్వామ్యాన్ని భ్రష్టు పట్టించే ఇటువంటి దుర్విధానాల పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలి. కమలనాథుల కుట్రలను వమ్ము చేయాలి. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలి!



# అమ్మో మేము రాము ఆ ప్లాజా, ఏజెన్సీలు..



భూపాలపల్లి, మహదేవపూర్:ఏప్రిల్ 28( నిజం న్యూస్) రాష్ట్రంలోని 32 ప్లాజాలకు మెయింటెనెన్స్ మరియు టోల్ కలెక్షన్, కొరకు థర్డ్ పార్టీ ఏజెన్సీలు పెద్ద సంఖ్యలో టెండర్ దాఖలు చేయడం జరుగుతుంది. అనేక ఏజెన్సీలు టోల్ ప్లాజా మెయింటెనెన్స్ మరియు కలెక్షన్ అంటే, ఒక అడుగు ముందుకు వేసి, టెండర్ రేట్ కన్నా తక్కువగా డీడ్ దాఖలు చేసి, ప్లాజా టెండర్ దక్కించుకోవాలని శతకోటి ప్రయత్నాలు చేస్తారు. కానీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని 353 సి జాతీయ రహదారి పై ఏర్పాటు చేసిన మేడిపల్లి టోల్ ప్లాజా, టెండర్ విషయం అంటేనే ఏజెన్సీలు భయప్రాంతానికి గురై అబ్బో మేము రాము ఆ ప్లాజాకు అనే దుస్థితికి తీసుకురావడం జరిగింది ఆ ప్రధాన మూడు శాఖలు, ప్లాజా మెయింటెనెన్స్ తో పాటు కలెక్షన్ ఏజెన్సీలు, ఆయా ప్రాంతాల్లో టోల్ ప్లాజాల కేటగిరి లను బట్టి, ప్లాజా మెయింటెనెన్స్ మరియు కలెక్షన్ టెండర్ కు పిలవడం జరుగుతుంది. ప్రస్తుతం భూపాలపల్లి జిల్లాలోని మేడిపల్లి టోల్ ప్లాజా "ఈ పి సి" ప్రాజెక్ట్ లో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ప్రాజెక్టులో మూడు శాఖల పర్యవేక్షణ తో పాటు, రెండు థర్డ్ పార్టీ ఏజెన్సీ లు మెయింటెనెన్స్ మరియు టోల్ వసూలు చేయడం జరుగుతుంది. కానీ గతంలో, మెయింటినెన్స్ కొరకు ఏర్పాటుచేసిన ఏజెన్సీ, ఇలాంటి మెయింటినెన్స్ చేసి వెళ్లిపోయిందో, ఆర్ అండ్ బి శాఖ తోపాటు,మోర్థ్,ఎన్ హెచ్ ఏ ఐ, శాఖ మరియు అధికారులకే తెలుసు. ఆ ఏజెన్సీ పుణ్యమే, ఈరోజు "మేడిపల్లి టోల్ గేట్" పేరు చెప్తేనే ఏజెన్సీలకు భయం గుప్పిట్లో నెట్టివేయడంతో మేము రాము అక్కడికి అని ఏజెన్సీలు నిరాకరించడం జరుగుతుందని తెలుస్తుంది. మూడు శాఖల పొత్తుల సంసారం లో సాగి అటువంటి మేడిపల్లి ప్లాజా కు రోడ్డు మరమ్మత్తు మెయింటెనెన్స్, తోపాటు మౌలిక వసతుల కల్పన లాంటివి లేకుండానే, కేవలం టోల్ కలెక్షన్లు మాత్రం జోరుగా సాగించడం జరుగుతుంది.

### హైవే 353 సి చూసి భయం వేస్తుంది. నో మెయింటెనెన్స్ .

18 నెలలుగా జాతీయ రహదారి 353 సి పై ఏర్పాటు చేసిన మేడిపల్లి టోల్ ప్లాజా, కేవలం టోల్ పేరుతో వసూళ్లే తప్ప, జాతీయ రహదారి మరమ్మత్తు, ధాన్యమైన రహదారి ఏర్పాటు, టూల్ ప్లాజా వద్ద మౌలిక వసతుల కల్పన మరియు టోల్ ప్లాజా మెయింటెనెన్స్, లాంటి వాటిని తుంగలో తొక్కి, కేవలం వాహనాల నుండి టోల్ వసూలు చేసి, ఎన్ హెచ్ ఏ ఐ, కి అందించడమే లక్ష్యంగా కొనసాగుతున్న మేడిపల్లి టోల్ ప్లాజా వ్యవహారం పై మినిస్ట్రీ ఆఫ్ రోడ్ ట్రాన్స్పోర్ట్ హైవే అథారిటీ ఆఫ్

**హైవే 353 సి చూసి భయం వేస్తుంది. నో మెయింటెనెన్స్.**

**మోర్థ్ ఆర్ అండ్ బి నిర్లక్ష్యంతో, ఏజెన్సీల నిరాకరణ.**

**మూడు శాఖలు రెండు ఏజెన్సీలు, కానీ కేవలం కలెక్షన్.**

**మెయింటెనెన్స్ చేయకుండానే అనుష్క ఏజెన్సీ పీరియడ్ సమాప్తం.**

**మెయింటినెన్స్ ఏజెన్సీ ఏర్పాట్లు ఆర్ అండ్ బి నిర్లక్ష్యం.**

**మేడిపల్లి టోల్ ప్లాజా, ఈపీసీ క్యాటగిరి, అందుకే మోర్థ్, ఆర్ అండ్ బి, ఇష్టారాజ్యం.**

ఇండియా,మోర్థ్, అలాగే ఎన్ హెచ్ ఏ ఐ, తో పాటు రాష్ట్రానికి సంబంధించిన ఆర్ అండ్ బి శాఖ, నిర్లక్ష్య ధోరణి, జాతీయ హైవే 353 సి తోపాటు టోల్ ప్లాజా మెయింటినెన్స్ కొరకు ఏజెన్సీల నిరాకరణ ఒక దౌర్భాగ్యకరమైన దుస్థితికి తీసుకువచ్చింది ఆర్ అండ్ బి శాఖ. భారత దేశంలోని మినిస్ట్రీ ఆఫ్ రోడ్ ట్రాన్స్పోర్ట్ హైవే అథారిటీ, నేషనల్ హైవే అథారిటీ పరిధిలోని టోల్ ప్లాజాల తీరు, ఈపిసి ప్రాజెక్ట్ పరిధిలోని మేడిపల్లి ప్లాజా పై ఎందుకు నిర్లక్ష్యం వహించడం జరుగుతుంది, ఆర్ అండ్ బి నిర్లక్ష్యంపై "మోర్థ్" ఎందుకు నిశ్శబ్దాన్ని వ్యవహరిస్తుంది అనేది సందిగ్ధంగా మారింది. ఆర్ అండ్ బి జాతీయ హైవే 353 మరమ్మత్తు నాణ్యమైన రహదారి ని అందించకపోవడమే టోల్ ప్లాజా మెయింటినెన్స్ కు ఏజెన్సీలు నిరాకరిస్తున్నారని స్పష్టంగా కనబడుతుంది.

### మూడు శాఖలు రెండు ఏజెన్సీలు, కానీ కేవలం కలెక్షన్.

మేడిపల్లి టోల్ ప్లాజా "ఈ పీసీ" ప్రాజెక్టు పరిధి లో రావడంతో జాతీయ హైవే 353 సి తో పాటు టోల్ ప్లాజా,"మోర్థ్" శాఖ తోపాటు, ఎన్ హెచ్ ఏ ఐ, టూల్ ప్లాజా నిర్వహణ బాధ్యతలు, అలాగే టూల్ వసూలు కలెక్షన్ జాతీయ హైవే శాఖ అధీనంలోకి వస్తుంది. అలాగే హైవే రోడ్డు మరమ్మత్తు ఆర్ అండ్ బి, శాఖ యొక్క పూర్తి బాధ్యత. అలాగే టోల్ నిర్వహణ విషయంలో, రెండు థర్డ్ పార్టీ ఏజెన్సీలు నియమించడం జరుగుతుంది ఒకటి ఇన్ హెచ్ ఏ ఐ టోల్ కలెక్షన్ కొరకు ఏజెన్సీ నియమిస్తే, టోల్ ప్లాజా మెయింటినెన్స్ తో పాటు, హైవే మెయిన్టెనెన్స్ కు ఆర్ అండ్ బి శాఖ, థర్డ్ పార్టీ ఏజెన్సీను నియమించాల్సి ఉంటుంది. గతంలో ఆర్ అండ్ బి శాఖ, అనుష్క ఏజెన్సీ కు టోల్ ప్లాజా మెయింటెనెన్స్, రోడ్డు మరమ్మత్తు కొరకు నియమించడం జరిగింది కానీ అనుష్క ఏజెన్సీ, తమ కాంట్రాక్ట్ సమయంలో, బాధ్యత రహితంగా వ్యవహరించకుండా, కాలయాపన చేసి కాంట్రాక్ట్ సమయాన్ని వృధా చేసి, సొమ్ము చేసుకుని వెళ్లిపోవడం జరిగింది. ఇలాంటి రోడ్డు మరమ్మత్తు ప్లాజా మెయింటినెన్స్ లోని మౌలిక వసతుల కల్పన, ఏర్పాటు చేనప్పటికీ, అధికారులు,ఎందుకు నిశ్శబ్దాన్ని పాటించారు, ప్రత్యేకంగా ఆర్ అండ్ బి తో పాటు ఎన్ హెచ్ ఎ ఐ, చూసి చూడనట్టుగా వ్యవహరించడం వెనుక కారణమేమిటి, అనుష్క ఏజెన్సీ ఇలాంటి పనులు చేపట్టక పోవడమే, ఈరోజు, జాతీయ హైవే తో పాటు మేడిపల్లి ప్లాజా నాణ్యమైన రహదారి మౌలిక వసతుల కల్పనకు దూరమైందని స్పష్టంగా కనబడుతుంది.

### మెయింటినెన్స్ ఏజెన్సీ ఏర్పాట్లు ఆర్ అండ్ బి నిర్లక్ష్యం.

మేడిపల్లి టోల్ ప్లాజా నిర్వహణలో ఆర్ ఎన్ వి శాఖ కీలక బాధ్యత కలిగి ఉంది. టోల్ ప్లాజా మెయింటెనెన్స్ తో పాటు, రోడ్ మెయింటెనెన్స్, ఆర్ అండ్ బి పరిధిలో ఉండి థర్డ్ పార్టీ ఏజెన్సీ కు బాధ్యతలు అప్పగించాలి, ఆర్ అండ్ బి శాఖ టోల్ ప్లాజా ప్రారంభంలో అనుష్క మెయింటెనెన్స్ కు అప్పగించి చేతులు దులుపుకోవడం జరిగింది. అనుష్క మెయింటినెన్స్ బదులు, వీటిని పేరుతో జేబులు నింపుకొని వెళ్లిపోయి సంవత్సరకాలం పూర్తి అవుతుంది. కానీ ఆర్ అండ్ బి శాఖ కొత్త ఏజెన్సీ కు నియమించి టోల్ ప్లాజా తో పాటు, రోడ్డు మెయిన్టెనెన్స్ కొరకు ఏజెన్సీను నియమించాల్సి ఉంది. కానీ ఆర్ అండ్ బి మాత్రం, తమకు సంబంధం లేనట్టుగా వ్యవహరిస్తుందని దీన్నిబట్టి స్పష్టంగా అర్థమవుతుంది. మరోవైపు ఎన్ హెచ్ ఏ ఐ ఎవరు పోయినా, తమకు ఏమీ సంబంధం లేదు, టూల్ ప్లాజా ఏర్పాటు చేసాం జాతీయ రహదారిగా నామకరణం కూడా చేయడం జరిగింది, తమకు రోడ్డు టోల్ ప్లాజా మెయింటెనెన్స్ ఎలా ఉన్నా పరవాలేదు, టోల్ టాక్స్ మాత్రం కచ్చితంగా, మేము ఏర్పాటు చేసిన ఏజెన్సీ ద్వారా వసూలు చేసుకుంటామని, మేడిపల్లి టోల్ ప్లాజా వద్ద టూల్ చార్జీలను ఎన్ హెచ్ ఏ ఐ, దర్జాగా వసూలు చేస్తుంది. ఇక ప్రస్తుతం మేడిపల్లి టోల్ ప్లాజా ఈపీసీ ప్రాజెక్ట్ కావడంతో, మూడు ప్రధాన శాఖలు, ఒకరిపై ఒకరు చెప్పుకునేలా, విసులుబాటు ఉండడంతో ప్రధాన బాధ్యత గల ఆర్ అండ్ బి శాఖ, తమ ఇష్ట రాజ్యాన్ని కొనసాగిస్తుందని స్పష్టంగా కనబడుతుంది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి, స్పందించాల్సిన అవసరం ఉంది.

## శుక్రాచార్యుడు ఫాంహౌస్ లో పడుకున్నాడు.. మారీచుడు, సుబాహుడు జనంలో తిరుగుతున్నారు: రేవంత్ రెడ్డి సెటైర్లు

**ఫ్యూచర్ సిటీలో సీపీ భవనానికి సీఎం రేవంత్ శంకుస్థాపన**

**ప్రపంచస్థాయి నగరంగా ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తామని హామీ**

**రైతులు భూములిచ్చి సహకరించాలని విజ్ఞప్తి**

**ప్రతిపక్షాల మాటలు పట్టించుకోనని వ్యాఖ్య**



ప్రజలను భాగస్వాములను చేస్తూ ఫ్యూచర్ సిటీని అధునాతన నగరంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అందరూ కలిసి పనిచేస్తేనే సిటీ నిర్మాణం సాధ్యమవుతుందని సీపీ భవన శంకుస్థాపన కార్యక్రమంలో స్పష్టం చేశారు. ఈ నగరం భావితరాలకు వరంగా మారుతుందని పేర్కొన్నారు. అయితే, ఫ్యూచర్ సిటీ నిర్మాణం అంత సులభం కాదని వివరించారు. ఈ సందర్భంగా విపక్ష నేతలపై తనదైన శైలిలో సెటైర్లు వేశారు.కొంత మంది ఫ్యూచర్ సిటీ నిర్మాణం విషయంలో తనను వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకుంటున్నారని రేవంత్ అన్నారు. "మీరు ఏడుస్తూనే ఉండండి.. నేను చేసుకుంటూ పోతూనే ఉంటా" అంటూ తనదైన శైలిలో ప్రతిపక్షాలకు చురకలు అంటించారు. శుక్రాచార్యుడు ఫాంహౌస్ లో పడుకున్నాడని, మారీచుడు, సుబాహుడు జనంలో తిరుగుతున్నారంటూ బీఆర్ఎస్ అగ్రనేతలను ఉద్దేశించి అన్నారు.టోక్యో, సియోల్, సింగపూర్ వంటి ప్రపంచ స్థాయి నగరాలతో పోటీ పడేలా ఫ్యూచర్ సిటీని నిర్మించడమే తమ లక్ష్యమని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఆ దిశగా రోడ్లు సహా అన్ని మౌలిక సదుపాయాలను వేగంగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా జూన్ 2లోపు ఫ్యూచర్ సిటీ భవన నిర్మాణాన్ని పూర్తిచేస్తామని తెలిపారు.హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు రాష్ట్రానికే తలమానికం అని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. కోవిడ్ వ్యాక్సిన్ తయారీలో హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీ సేవలు ప్రపంచవ్యాప్తంగా అందాయని తెలిపారు. ఐటీ, డిఫెన్స్, ఫార్మా ఎగుమతుల్లో నగరం చాలా అభివృద్ధి చెందిందన్నారు. రానున్న రోజుల్లో భాగ్యనగరానికి మరిన్ని పెట్టుబడులు రానున్నాయని వెల్లడించారు. ఫ్యూచర్ సిటీ కోసం రైతులు భూములిచ్చి సహకరించాలని రేవంత్ విజ్ఞప్తి చేశారు. అందరికీ కచ్చితంగా పరిహారం అందిస్తామన్నారు. అధికారులు వారికి వివరించి నచ్చజెప్పాలన్నారు. అప్పుడే ప్రపంచస్థాయి నగరానికి పునాదులు పడతాయని పేర్కొన్నారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే పూర్తయితే హైదరాబాద్ నుంచి బెంగళూరుకు 70-80 కి.మీ దూరం తగ్గుతుందన్నారు. కేంద్రం తీసుకురానున్న ఏడు హైస్పీడ్ రైళ్లలో మూడు రాష్ట్రం నుంచి వెళుతున్నాయని సీఎం తెలిపారు. బెంగళూరు నుంచి హైదరాబాద్, శంషాబాద్ నుంచి ముంబై, శంషాబాద్ నుంచి చెన్నై వరకు బుల్లెట్ ట్రైన్లు రాబోతున్నాయని పేర్కొన్నారు.

## విశాఖలో రైల్వే జోన్ తాత్కాలిక కార్యాలయాన్ని సందర్శించిన చంద్రబాబు, అశ్వినీ వైష్ణవ్

**ఏపీలో రైల్వే ప్రాజెక్టుల పురోగతిపై ఉన్నతాధికారులతో సమీక్ష**

**2026 జూన్ 1 నుంచి దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలు ప్రారంభించాలని విజ్ఞప్తి**

**కొత్త జోన్‌లో అరకు-కొత్తవలస, కర్నూలు-డోన్ సెక్షన్లను విలీనం చేయాలని సూచన**




దక్షిణ కోస్తా రైల్వే జోన్ (ఎస్ సీఓఆర్) కార్యకలాపాలను ఈ ఏడాది జూన్ 1వ తేదీ నుంచి పూర్తిస్థాయిలో ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మంగళవారం నాడు విశాఖపట్నంలోని వీఎంఆర్డీఏ కార్యాలయంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన రైల్వే జోన్ కార్యాలయాన్ని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో కలిసి ఆయన సందర్శించారు.అనంతరం ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రితో కలిసి దక్షిణ మధ్య, తూర్పు, దక్షిణ కోస్తా రైల్వే జోన్ల ఉన్నతాధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు కొత్త జోన్ కార్యకలాపాలు, ఆంధ్రప్రదేశ్‌లో రైల్వే ప్రాజెక్టుల పురోగతిపై ప్రజెంటేషన్ ఇచ్చారు.ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు పలు కీలక సూచనలు చేశారు. కొత్తగా ఏర్పాటవుతున్న జోన్‌లో కొన్ని పాలనాపరమైన మార్పులు చేయాలని, మరికొన్ని సెక్షన్లను విలీనం చేయాలని కోరారు. ముఖ్యంగా ఏపీ రాష్ట్ర పరిధిలోని అరకు - కొత్తవలస, కర్నూలు - డోన్ సెక్షన్లను కొత్త జోన్‌లో కలపడం ద్వారా ఆయా ప్రాంతాల అభివృద్ధికి అవకాశం ఏర్పడుతుందని వివరించారు. రాష్ట్రంలో రైల్ రూట్ డెన్సిటీ తక్కువగా ఉండటం వల్ల ఏపీని లాజిస్టిక్స్ హబ్‌గా మార్చాలన్న లక్ష్యానికి ఇబ్బంది కలుగుతోందని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని పోర్టుల పరిధిలో ఉన్న ఇతర రాష్ట్రాల హింటర్ ల్యాండ్‌ను రైల్వే మార్గాల ద్వారా కనెక్ట్ చేయాల్సిన అవసరాన్ని ఆయన నొక్కిచెప్పారు

## గుజరాత్ స్థానిక ఎన్నికల్లో బీజేపీ క్లీన్ స్వీప్..

**అహ్మదాబాద్, సూరత్ వంటి నగరాల్లో బీజేపీ ప్రభంజనం**

**కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీల ఘోర ఓటమి**

**పోర్ బందర్, మోర్బీ వంటి ప్రాంతాల్లో అన్ని సీట్లలో బీజేపీ విజయం**

**నగరాలతో పాటు పల్లెల్లోనూ పట్టు నిలుపుకున్న కాషాయ పార్టీ**

గుజరాత్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించింది. మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, జిల్లా పంచాయతీలు, తాలూకా పంచాయతీల్లో కమలం పార్టీ గెలుపు యాత్ర కొనసాగింది. ఈ ఫలితాలు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఆ పార్టీకి ఉన్న బలమైన పట్టును మరోసారి చాటిచెప్పాయి. కాంగ్రెస్ పార్టీ ఈ రేసులో చాలా వెనుకబడిపోయింది. ఆమ్ ఆద్మీ పార్టీ ఉనికే కోల్పోయింది.

### అహ్మదాబాద్, సూరత్ నగరాల్లో భారీ గెలుపు

రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లో బీజేపీ క్లీన్ స్వీప్ దిశగా దూసుకుపోయింది. అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మొత్తం 192 సీట్లు ఉండగా.. బీజేపీ 158 స్థానాలు కైవసం చేసుకుంది. కాంగ్రెస్ కేవలం 22 సీట్లకే పరిమితమైంది. సూరత్ నగరంలో కమలం హవా స్పష్టంగా కనిపించింది. అక్కడున్న 120 సీట్లలో కాషాయ పార్టీ 115 గెలుచుకుంది. గత ఎన్నికల్లో గట్టి పోటీ ఇచ్చిన ఆప్ 4 సీట్లు, కాంగ్రెస్ కేవలం 1 సీటు మాత్రమే గెలిచాయి.

## కూతురు అడిగే ప్రశ్నలకు కేసీఆర్ సమాధానం చెప్పలేని పరిస్థితిలో ఉన్నారు

**కేసీఆర్ కుటుంబం సొంత వివాదాలతో సతమతమవుతోందన్న టీపీసీసీ చీఫ్**


**కేసీఆర్ కుటుంబం పదవుల కోసం పాకులాడుతోందని విమర్శ**

**ప్రజలు బీఆర్ఎస్‌ను విశ్వసించడం లేదన్న మహేశ్ కుమార్ గౌడ్**

పదేళ్ల పాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన కేసీఆర్, నేడు తన కూతురు కవిత అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేని పరిస్థితిలో ఉన్నారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం కేసీఆర్ కుటుంబం సొంత వివాదాలతో సతమతమవుతోందని, వారు ప్రజల సమస్యలపై కాకుండా కేవలం పదవుల కోసం పాకులాడుతున్నారని విమర్శించారు.తెలంగాణ ప్రజలు పదేళ్ల పాటు బీఆర్ఎస్‌ను ఆదరించారని, కానీ ఇప్పుడు మాత్రం ఆ పరిస్థితి లేదని ఆయన అన్నారు. ఇప్పుడు ప్రజలు బీఆర్ఎస్‌ను విశ్వసించడం లేదని అన్నారు. బీఆర్ఎస్‌కు ఇక భవిష్యత్తు లేదని జోస్యం చెప్పారు. రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని, ఈ క్రెడిట్ అంతా సోనియా గాంధీకే దక్కుతుందని అన్నారు. తెలంగాణ కోసం సోనియా గాంధీ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంటే, కేసీఆర్ తన పాలనతో రాష్ట్రాన్ని 50 ఏళ్లు వెనక్కి నెట్టారని అన్నారు.తెలంగాణ పునర్నిర్మాణం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. మోదీ ప్రభుత్వం దేశంలోని స్వయం ప్రతిపత్తి గల వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ, ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తోందని ధ్వజమెత్తారు. దేశంలో రాజ్యాంగ విలువల రక్షణకు కాంగ్రెస్ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.




## ట్రెండింగ్‌లో తస్సాదియ్యా సాంగ్



ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై రూపొందుతోన్న సెకండ్ ప్రాజెక్ట్ 'మా ఇంటి బంగారం'. సమంత ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఈ చిత్రం మే 15న రిలీజ్ అవుతోంది. ప్రమోషన్స్‌లో భాగంగా ముందుగా మ్యూజికల్ ప్రమోషన్స్‌కు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా రీసెంట్‌గా 'తస్సాదియ్యా' అనే సాంగ్‌ను రిలీజ్ చేశారు. ఈ సాంగ్ సోషల్ మీడియాలో సెన్సేషనల్‌గా మారింది. నెట్టింట ఎక్కడ చూసినా వైరల్ అవుతోంది.ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్‌లో 20 వేలకు పైగా రీల్స్‌లో ఈ సాంగ్ ట్రెండ్ అవుతోంది. అలాగే యూట్యూబ్, షార్ట్ వీడియోస్‌లోనూ సాంగ్ అందరినీ అలరిస్తూ ట్రెండ్ అవుతూ టాప్ రేంజ్‌లో దూసుకెళ్తోంది. రీసెంట్‌గా చిత్ర యూనిట్ సమంతను వెన్నెల కిషోర్ విడుదల చేసిన వీడియోకు సంబంధించిన క్లిప్స్ వైరల్ అవుతున్నాయి.దీంతో మా ఇంటి బంగారం మూవీపై మంచి హైప్ క్రియేట్ అవుతోంది. సమంత ఈ సినిమాలో కేవలం లీడ్ రోల్‌లో నటించటమే కాదు.. రాజ్ నిడిమోరు, హిమాంక్ దువ్వూరుతో కలిసి ప్రొడ్యూసర్‌గా కూడా వ్యవహరిస్తున్నారు. ఇంకా ఈ సినిమాలో దిగంత్, గుల్షన్ దేవయ్య, శ్రీముఖి, గౌతమీ, ఆనంద్, లక్ష్మీ, శ్రీనివాస్ గవిరెడ్డి, మంజూష తదితరులు ఇతర పాత్రల్లో మెప్పించనున్నారు.

## నాగార్జున సరసన మరోసారి టబు

అక్కినేని నాగార్జున కెరీర్‌లో మైలురాయిగా నిలిచిపోనున్న 100వ చిత్రంలో సీనియర్ నటి టబు నటిస్తున్నారంటూ వస్తున్న వార్తలకు స్వయంగా ఆమే తెరదించారు. ఈ సినిమాలో తాను నటిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. తన సోషల్ మీడియా ఖాతాలో మూవీ క్లాప్‌బోర్డు ఫొటోను షేర్ చేసి, ఊహాగానాలకు ముగింపు పలికారు. చిత్ర యూనిట్ అత్యంత గోప్యంగా చిత్రీకరణ జరుపుతుండగా, టబు పోస్ట్‌తో ఈ విషయం తొలిసారిగా బయటకు వచ్చింది.టబు పోస్ట్‌పై దర్శకుడు రా. కార్తీక్ స్పందిస్తూ, "మేడమ్, మీతో కలిసి పనిచేయడం చాలా ఆనందంగా ఉంది" అని కామెంట్ చేశారు. 'కింగ్ 100' అనే వర్కింగ్ టైటిల్‌తో గతేడాది అక్టోబరులోనే ఈ సినిమా ప్రారంభమైంది. ప్రస్తుతం షూటింగ్ వేగంగా జరుగుతోంది. యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో నాగార్జున సరికొత్త లుక్‌లో కనిపించనున్నారని తెలుస్తోంది.





## ఆమె హ్యాండ్ ఇచ్చిన అమ్మాయి.. నేను హ్యాండ్ పట్టుకున్న అమ్మాయి.

డిఫరెంట్ ఎంటర్టైనర్స్ చేస్తున్న తరుణ్ భాస్కర్, రైటర్ డైరెక్టర్ కశ్యప్ శ్రీనివాస్తో కలిసి 'గాయపడ్డ సింహం' తో అలరించబోతున్నారు. ఈ చిత్రంలో హీరో శ్రీవిష్ణు స్పెషల్ రోల్ చేస్తున్నారు. ఈ చిత్రాన్ని పవన్ సాదినేని సమర్పణలో, కళ్యాణ చక్రవర్తి మంథిన, భానుకిరణ్ ప్రతాప, విజయ్‌కృష్ణ లింగమనేని, ఉమేష్‌బన్సల్ నిర్మించారు. ఫరియా అబ్దుల్లా, మానస చౌదరి కథానాయికలుగా నటించారు. జేడి చక్రవర్తి కీలకపాత్ర పోషించారు. ఈ సినిమా మే 1వ తేదీన ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ ఫరియా అబ్దుల్లా విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.ఇందులో నేను ఒక మంచి క్యామియో రోల్ చేస్తున్నాను. నా పాత్ర పేరు శాలిని. తను ఒక వ్లాగర్. ఇందులో తరుణ్ గారితో ఒక రొమాంటిక్ ట్రాక్ కూడా ఉంటుంది. డైరెక్టర్ కశ్యప్ చాలా డిఫరెంట్‌గా రాశారు. ఆయన క్రియేట్ చేసిన యూనివర్స్, క్యారెక్టర్స్ అన్నీ చాలా హిలేరియస్‌గా వచ్చాయి.మల్టిపుల్ లేయర్స్‌లో జరిగే కథ ఇది. ప్రతి పాత్రకి ప్రాముఖ్యత ఉంటుంది. నా క్యారెక్టర్‌లో కామెడీ ఎలిమెంట్ ఎక్కువగా ఉంటుంది. క్యారెక్టర్ రైటింగ్ చాలా ఫన్నీగా ఉంది. సినిమా చూసిన ఆడియన్స్ కి మళ్లీ చూడాలని అనిపిస్తుంది.



కథ విన్నప్పుడు నచ్చితే తప్పకుండా చేస్తాను. ఈ సినిమా కథ చాలా క్రేజీగా ఉంటుంది. వినగానే కొత్తగా అనిపించింది. ఆడియన్స్ కచ్చితంగా ఎంజాయ్ చేస్తారు. ఇందులో శ్రీవిష్ణు క్యారెక్టర్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంటుంది. ఆ పాత్రను చాలా బాగా డిజైన్ చేశారు. ఆడియన్స్ కచ్చితంగా ఎంజాయ్ చేస్తారు.మానస ఇందులో హ్యాండ్ ఇచ్చిన అమ్మాయిడ నేను హ్యాండ్ పట్టుకున్న అమ్మాయి (నవ్వుతూ).తరుణ్, జేడీ, పవన్ ఇలా ఇందులో చాలా మంది దర్శకులు ఉన్నారు. వారితో కలిసి పనిచేయడం మంచి అనుభవం. 'సత్య' నుంచి 'పెళ్లి చూపులు' వరకు ఎన్నో విషయాలు మాట్లాడుకునేవాళ్లం. జేడీ గారు చాలా ఆసక్తికరమైన విషయాలు చెబుతారు. అందరూ కశ్యప్‌పై ఫుల్ కాన్ఫిడెన్స్‌తో పనిచేశారు. నా దర్శకత్వంలో సినిమా గురించి నెక్స్ ఇయర్ ప్లాన్ చేస్తున్నా. కొన్ని కథలు రాస్తున్నా. ఇక నా నుంచి వచ్చే కొత్త సినిమాల గురించి చెప్పాలంటే.. 'భగవంతుడు' రాబోతోంది. అలాగే 'సిగ్మా' చేస్తున్నా. మరో రెండు సినిమాలు స్టార్ట్ అవబోతున్నాయి. సత్యదేవ్‌తో ఒక సినిమా చేస్తున్నా.



## కరను పెద్ద హిట్ చేయాలి


ధనుష్, మమితా బైజు జంటగా డా. ఐషరి కె. గణేష్ నిర్మించిన చిత్రం 'కర'. ఈ మూవీకి విఘ్నేశ్ రాజా దర్శకత్వం వహించారు. ఈ సినిమాని ఏప్రిల్ 30న విఘ్నేశ్వర ఎంటర్టైన్మెంట్స్, ఆర్ స్టార్ లాజిస్టిక్స్ తెలుగులో రిలీజ్ చేస్తున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్‌లో ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హీరో సాయి దుర్గతేజ్, బుచ్చిబాబుసానా, వెంకీఅట్లూరి ముఖ్యఅతిథులుగా విచ్చేశారు. ఈ ఈవెంట్‌లో ధనుష్ మాట్లాడుతూ .. "కర' అనేది ఓ సాధారణ యువకుడి కథ.విఘ్నేశ్ లాంటి ఓ గొప్ప వ్యక్తి నుంచి ఈ కథ వచ్చింది. విఘ్నేశ్‌రాజా పేరు గుర్తు పెట్టుకోండి. ఇకముందు మరిన్ని అద్భుతమైన సినిమాలు వస్తుంటాయి. 'పోరు తొళిల్' చూసిన తరువాత విఘ్నేశ్ ఎనర్జీ నన్ను టచ్ చేసినట్టు అనిపించింది. అందుకే ఆయనతో సినిమా చేయాలని అనుకున్నాను. ఈ సినిమా



అద్భుతాలు సృష్టిస్తుంది. ఈ మూవీకి సపోర్ట్ చేసిన గణేష్ గారికి థాంక్స్. మమిత అద్భుతమైన నటి. రవికుమార్ సార్‌తో పనిచేయడం ఎప్పుడూ సరదాగా ఉంటుంది.నా ఫ్రెండ్ జీవీ నాకు ఎప్పుడూ మంచి మ్యూజిక్ ఇస్తుంటారు. 'కుబేర', 'ఇడ్లీకొట్టు' తరువాత మళ్లీ తెలుగు ఆడియెన్స్ ముందుకు వస్తు న్నాను. 'కర' ఎంతో క్వాలిటీతో రాబోతోంది. మా కోసం వచ్చిన సాయిదుర్గతేజ్ గారికి, వెంకీ అట్లూరి, బుచ్చిబాబు గారికి థాంక్స్. ఏప్రిల్ 30న మా సినిమా రాబోతోంది. థియేటర్లో మా సిని మా చూసి సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. సాయిదుర్గతేజ్ మాట్లాడుతూ.. 'వేల్స్ తరుపున గణేష్ గారు చేసే సేవా కార్యక్రమాల గురించి నాకు తెలుసు.

## 'లగ్గం టైమ్' (ఆహా) మూవీ రివ్యూ!

తెలుగు తెరపై ఇప్పుడు చిన్న సినిమాల జోరు కొనసాగుతోంది. దాంతో చిన్న సినిమాల ద్వారా చాలామంది హీరోలు .. హీరోయిన్లు పరిచయమవుతున్నారు. ఓ మాదిరి బడ్జెట్ లో తెరకెక్కించే సినిమాల కోసం ఎక్కువగా రొమాంటిక్ లవ్ స్టోరీస్ ను ఎంచుకుంటున్నారు. అలా రూపొందిన సినిమానే 'లగ్గం టైమ్'. రాజేశ్ మేరు – నవ్య చిట్యాల జంటగా నటించిన ఈ సినిమా, ఫిబ్రవరి 6వ తేదీన థియేటర్లకు వచ్చింది. ఈ నెల 25వ తేదీ నుంచి 'ఆహా'లో అందుబాటులోకి వచ్చింది. సూర్య (రాజేశ్) 'కరీంనగర్' కి చెందిన యువకుడు. తన స్నేహితుడైన 'మాధవ్' పూణెలో జాబ్ చేస్తూ ఉండటంతో, తాను కూడా అక్కడ ఏదైనా జాబ్ చూసుకోవచ్చుననే ఆశతో వెళతాడు. మాధవ్ రూమ్ లో ఉంటూ ఉద్యోగాన్ని వెతుక్కునే పనిలో పడతాడు. అప్పటికే



అనన్య (నవ్య) పూణెలో జాబ్ చేస్తూ ఉంటుంది. అదే ఆఫీస్ లో పనిచేసే 'బేబీ'తో కలిసి ఆమె ఒక ఫ్లాట్ లో ఉంటూ ఉంటుంది. అనన్య ఆఫీసులోనే పనిచేస్తున్న మాధవ్, బేబీతో ప్రేమలో ఉంటాడు. అలా మాధవ్ – బేబీ ద్వారా సూర్యకి అనన్య పరిచయమవుతుంది. సూర్య తొలి చూపుతోనే అనన్యను ఆరాధించడం మొదలు పెడతాడు. ఆమెకి మరింత దగ్గర కావాలంటే, ఆమె ఆఫీసులో జాబ్ సంపాదించాలని నిర్ణయించుకుంటాడు.